DAYAL INK
దయాల్ ఇంక్
BEST FOR ANY QUALITY PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA-4 (A.P.)

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాద్ – ఆదివారం – 10-8-1986 – సంపుటం: 73 – సంచిక 128 – పుటలు: 10 – వెల: 80 పైసలు – ★ HYDERABAD EDITION

అద్భుత డిజైన్లు - అందమైన రకాలు
కంటి పట్టు పెండిజర్ చీరెలు హోలసేల్ ధరల్లో
శ్రీ హేమరాజ్
నాలుగు దశాబ్దాలుగా నమ్మకమైన పేరు
శ్రీ హేమరాజ్ సారీ మందిర్
షాపు నెం-9 & 10, అరండల్ కాంప్లెక్స్
జైపింగు రాకిసినెదుట, విజయవాడ-2

# ఢిల్లీలో బాదల్, తోహ్రా అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 9:

అకాలీదళ్ అసంతృప్తి వర్గానికి చెందిన పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాష్ సింగ్ బాదల్‌ను, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ గురుచరణ్ సింగ్ తోహ్రాను నేడు పోలీసులు అరెస్టుచేశారు.

అకాలీ అసమ్మతి వర్గాల నాయకులు శ్రీ ప్రకాశ్ సింగ్ బాదల్, శ్రీ జి. ఎస్. తోహ్రాను అరెస్టు చేసిన వెంటనే పోలీసులు వారిని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ 14 రోజులపాటు వారికి జుడిషియల్ కస్టడీలో వుంచవలసిందని ఆదేశించారు.

శ్రీ బాదల్, తోహ్రాలను బీహార్ జైల్లో వుంచారు. వారి హోదాను బట్టి స్పెషల్ డివిజనల్ గది'' సదుపాయాలు వారికి కల్పించారు.

ఢిల్లీలో ఇంకా ఉద్రిక్తత నెలకొని ఉన్న తిలక్‌నగర్ ప్రాంతాన్ని సందర్శించడానికి సిద్ధపడుతున్న తరుణంలో వీరిని అరెస్టు చేయటం జరిగింది. పెద్ద అల్లర్లు ముక్తసర్‌లో ఐదుగురు అప్పటి 14 మంది ఒకే మతానికి చెందిన ప్రయాణీకులను విరాణిణ్యంగా కాల్చివేసిన పరిణామాలు ఇటీవల కల్లోలానికు గురిఅయిన అమృత్‌సర్ ప్రాంతంలో ఇంకా ఉద్రిక్తత వుంది

ఆ ప్రాంతాన్ని సందర్శించ దలచిన ఈ ఇద్దరు నాయకులను ముందు జాగ్రత్తగా అరెస్టు చేయటం జరిగిందని పోలీసు వర్గాలు చెల్లడించాయి.

(శ్రీ బాదల్, శ్రీ తోహ్రాలు పంజాబ్ భవన్‌లో మకాం చేసివున్నప్పుడు యీ అరెస్టులు జరిగాయి.

శ్రీ బాదల్, శ్రీ తోహ్రాలు తిలక్‌నగర్ ప్రాంతంలో బహిరంగ సభలో ప్రసంగించకుండ ఉదయమే వారిని డిటెయిన్ చేసి ఢిల్లీ విడిచి వెళ్ళవలసిదిగా ఉత్తర్వు చేశారు. అయితే వారు ఈ ఉత్తర్వులను ఉల్లంఘించి మళ్ళీ నగరంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు.

ఉత్తర ఢిల్లీలో సింఘూ వద్ద పంజాబ్ రాష్ట్ర పట్టం క్రింద వీరిద్దరినీ అరెస్టు చేశారు.

ఢిల్లీలోఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా వీరిద్దరినీ అసలు సిగరాకికి రావద్దని అధికారులు కోరారు అయితే పార్లమెంటు సమావేశంలో మాత్రమే హాజరయ్యే మంత్రులపై వీరిని ఢిల్లీలో అడుగుపెట్టడానికి శుక్రవారంనాడు అనుమతినిచ్చారు.

ఢిల్లీకి వచ్చిన తర్వాత తిలక్‌నగర్ ప్రాంతంలో ఒక సభలో వీరు ప్రసంగించబోతున్నట్లు అధికారులకు తెలిసింది. ఉదయం నుంచే అక్కడ జనం పెద్ద సంఖ్యలో గుమిగూడారు. పోలీసులు బాదల్, తోహ్రాలను పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహం 'పంజాబ్ భవన్'లో నిర్బంధించారని వార్త వ్యాపించగానే ఉద్రిక్తత నెలకొన్నది. ఇటీవల అల్లర్లు జరిగిన ప్రాంతాలకు వెళ్ళవద్దని వీరిద్దరికి నచ్చచెప్పడానికి ఎం తోప్రయత్నించిన ప్రయోజనం లేక

పోయిందని, అందువల్ల డిటెయిన్ చేయవలసి వచ్చిందని పోలీసు అధికారులు చెప్పారు.

## ఉద్రిక్త వాతావరణం

శ్రీ బాదల్, శ్రీ తోహ్రా అరెస్టు వార్త తిలక్‌నగర్ లో వ్యాపించగానే ఉద్రిక్త వాతావరణం పెరగటంలో ఆదనపు పోలీసు బలగాలను రప్పించారు. అయితే పరిస్థితి మామూలుగానే వుందని డిప్యూటి పోలీసు కమీషనర్ వెల్లడించారు.

ఈ ఇద్దరు నాయకులూ తిలక్‌నగర్‌లో ఏర్పాటు చేయబడిన ఒక సభలో ఈరోజు ప్రసంగించవలసి వుంది. అయితే అక్కడికి బయలుదేరకముందే వారిని అరెస్ట్ చేయడం జరిగింది.

సభకు వచ్చిన జనం వెళ్ళిపోతుండగా గృహదహనాలు జరిగాయని, పోలీసుకాల్పులు జరిగాయని వదంతులు వ్యాపించాయి. అయితే ఇవన్నీ వదంతులే.

బాదల్, తోహ్రాలను ఢిల్లీలోని హర్యానా కెనాల్ గెస్ట్‌హౌస్ గట్టిభద్రతా ఏర్పాట్ల మధ్య అట్టిపెట్టారని, తాను వారిని గెస్ట్ హౌస్‌లో కలుసుకున్నాననీ, అకాలీ నాయకుడు సంపందర్‌సింగ్ అన్నారు.

శ్రీ బాదల్, శ్రీ తోహ్రా అరెస్టును అకాలీదళ్‌లోని రెండు వర్గాల నాయకులు ఖండించారు.

ఈ అరెస్ట్ రెచ్చగొట్టేదిగానూ, రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినిగానూ వున్నాయని పంజాబ్ ఆర్థికమంత్రి శ్రీ బల్వంత్ సింగ్ ఒక ప్రకటనలో అన్నాడు. అరెస్ట్‌ల పట్ల దేశీయాంగ మంత్రి శ్రీ బూటా సింగ్‌కు తీవ్ర అదిక్షేపణ తెలియజేశారు.

భావ ప్రకటన స్వాతంత్ర్యం, స్వేచ్ఛగా తిరగటం, యిచ్ఛవచ్చిన వారిని కలిసి మాట్లాడడం రాజకీయ బృందాలకు గల ప్రజాస్వామ్య హక్కులని. ఈ అరెస్ట్‌ల ద్వారా ఆ హక్కులు హరించివేయబడ్డాయని శ్రీ బల్వంత్ సింగ్ అన్నారు.

అంతేకాక అనాలోచితంగా జరిగిన ఈ అరెస్ట్‌లవల్ల రాజకీయ దుష్పరిణామాలు సంభవించగలవనీ, తీవ్రవాదులకూ పెట్రిస్ట్‌లకూ కొత్త ఊపులు బిగించగలదనీ అయన అన్నారు.

ఈ సమస్యపై రాజకీయ పరిష్కార అవకాశాలు తలఎత్తకముందే ఇద్దరినీ విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## టెర్రరిస్టుల అరెస్టు

పంజాబు పోలీసులు గత 24గంటలలో ఇద్దరు ప్రముఖ టెర్రరిస్టులను అరెస్టు చేశారు. వారి పేర్లు: మన్‌బీర్ ధోరో అలియాస్ హరిసింగ్, బలదేవ్ సింగ్ ఘమన్, వారిద్దరిని జలంధర్ జిల్లాలో అరెస్టు చేశారు. వీరుగాక మరో ముగ్గురిని కూడా ఇదే జిల్లాలో అరెస్టు చేశారు.

మన్‌బీర్‌సింగ్ 'ఖలిస్తాన్ కమెండో ఫోర్స్' కమాండర్-ఇన్-చీఫ్. ఇతడిని పట్టుకున్నవారికి ప్రభుత్వం అక్షరుపాయలు బహుమతి ప్రకటించింది. బలదేవ్ సింగ్ ఘమన్ మాజీసైనికోద్యోగి. ఇతని ఖలిస్తాన్ రక్షణమంత్రిగా చెప్పుకునేవాడు.

జలంధర్ కంటోన్మెంట్ ప్రాంతంలో వీరి అరెస్టులు జరిగాయి.

## విశాఖలో ఎయిడ్స్

మద్రాసు, ఆగస్టు 9:

విశాఖపట్నానికి చెందిన ఒకరికి ఎయిడ్స్ ఉన్నట్లు ధృవపడిందని భారత వైద్య పరిశోధన మండలివారు తెల్పారు

విశాఖపట్నంలో కొందరి రక్తం కాంటీన్స్ తిసిరాయవెల్లూరులోని క్రిస్టియన్ మెడికలి కాలేజీ ఆస్పత్రిలో పరీక్ష చేయించగా వారిలో ఒకరికి ఎయిడ్స్ ఉన్నట్లు తేలిందని వారు తెలియజేశారు.

ఒక్క తమిళనాడులోనే ఇంతవరకు 14 ఎయిడ్స్ కేసులను గుర్తించడం జరిగిందని, వీరిలో ఒక పురుషుడు ఉన్నాడని, అతడు మద్రాసులో చదువుకుంటున్న ఆఫ్రికన్ విద్యార్థి అని వారు చెప్పారు.

భారతదేశంలో కేసుగుర్తించబడిన ఎయిడ్స్ కేసులలో కేవలం ఇద్దరు మగ్గురుమాత్రమే పురుషులని వారు తెల్పారు.

## ఎన్టీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం; 150 మంది విద్యార్థుల అరెస్టు

కర్నూలు, ఆగస్టు 9:

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు పెంచినందుకు నిరసనగా శనివారం స్థానిక కళాశాల విద్యార్థులు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు దిష్టిబొమ్మను తగులబెట్టగా 150 మందిని అరెస్టు చేశారు. వీరిలో పది మంది విద్యార్థినులు కూడా ఉన్నారు.

అరెస్టు చేయబడిన 100 మందిలో 40 మంది విద్యార్థినులు కూడా ఉన్నారు.

## తెలుగు అకాడమీ ఉపాధ్యక్షునిగా శ్రీ టి. వాసుదేవ్

వరంగల్లు, ఆగస్టు 9:

తెలుగు అకాడమి మొట్టమొదటి ఉపాధ్యక్షునిగా కాకతీయ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ టి. వాసుదేవ్‌ను నియమించారు. ఆయన పదవీ కాలం రెండేళ్ళు వుంటుంది. తెలుగు అకాడమీకి అధ్యక్షుడు విద్యామంత్రి శ్రీ ముద్దుకృష్ణమ నాయుడు.

కామన్వెల్తు దేశాల విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సంఘ సమావేశాలలో పాల్గొనడానికి ప్రొఫెసర్ వాసుదేవ్ ఆగస్టు 15న బయలుదేరి వెనాంగ్ (మలేషియా) వెళుతున్నారు. ఆయన ఆగస్టు 26న స్వదేశానికి తిరిగివస్తారు.



క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో వి.వి.సి.(బ) జాతీయ సమైక్యత, మతసామరస్యం అనే అంశంపై ఒక సదస్సును ఏర్పాటు చేసింది. సదస్సులో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి, వి. సి. సి, [బ] అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు ప్రభృతులను ఈ ఫోటోలో చూడవచ్చు.

# కులమత రహిత సమాజ స్థాపన: జెట్టి పిలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 9:

జాతీయ సమగ్రతకు భంగం వాటిల్లకుండా జీవితాలను అంకితం చేయవలసిన బాధ్యత యువతరంపై, మేధావులపై వున్నదని భారత మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ జస్టిస్ దాసప్ప జట్టి చెప్పారు.

''శ్రీమండలి వెంకటకృష్ణారావు షష్టిపూర్తి మహోత్సవం'' సందర్భంగా నేటి సాయంకాలం గాంధీ భవన్‌లో పరిముఖ కవులను, కళా కారులను, స్వాతంత్ర్య సమరయోధులను శ్రీ కృష్ణారావు దంపతులు సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ జట్టి మాట్లాడుతూ దేశంలో తలెత్తిన విచ్ఛిన్నకర ధోరణులను తీవ్రంగా అణచి వేయటానికి ఉద్యమించాలని సూచించారు.

''ప్రాంతీయాభిమానం వుండటం తప్పు కాదు; అయితే అభిమానంతో విద్వేషాలు సృష్టించటం, జాతి విద్వేషాలు రగిలించటం చాలా గోరమైన విషయం అలాటి వాటికి తావు లేకుండా చూడటానికి, జాతీయ సమైక్యతను పెంపొందించటానికి అందరూ కృషిచేయాలి'' అని శ్రీ జట్టి విజ్ఞప్తి చేశారు.

కుల మత రాహిత సమాజాన్ని నెలకొల్పటానికి సమాయత్తమవుదామని ఆయన మేధావులకు విజ్ఞప్తి చేస్తూ దారిద్ర్య నిర్మూలన కోసం పాటుపడినప్పుడే దేశం ప్రగతిదిశలో పయనిస్తుందన్నాడు. అట్టడుగున వున్నవారిని అభివృద్ధిలోకి తెచ్చినప్పుడే దేశంలో అందరికీ సామాజిక-ఆర్థిక సమానత్వం లభించినట్లు అవుతుందని కూడా ఆయన అన్నాడు.

ఇటీవలి కాలంలో తెలుగు సంస్కృతిని నలుమూలలా చాటిచెప్పిన వ్యక్తి మందలి వెంకట కృష్ణారావేనని ఆయన పేర్కొంటూ దినపత్రికలో సంతతంచిన ఉపన్యాసకు గురయిన బాధితులను అదుకొని శ్రీ మందలి సేవాపరాయణుడుగా పేరెన్నికగన్నారని ప్రశంసించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రసంగిస్తూ శ్రీ కృష్ణారావు రాజకీయ-సేవాజీవితాన్ని గూర్చి క్లుప్తంగా వివరించి అభినందించారు.

శ్రీ కృష్ణారావు షష్టిపూర్తి స్మారక సంచికను ఒరిస్సా మాజీ గవర్నర్ శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ ఆవిష్కరించారు శ్రీ కృష్ణారావు నిర్వహిస్తున్న కొన్ని సేవాక్రమాల నిర్వహణ కోసం కొందరు ప్రముఖులు విరాళాలుగా సమర్పించిన లక్ష రూపాయల చెక్కును శ్రీ జట్టి శ్రీ కృష్ణారావుకు అందించారు.

డాక్టర్ మంతు బలరామ్ శ్రీ కృష్ణారావుకు బంగారు చైన్‌తో కూడిన గడియారాన్ని బహూకరించగా అక్రమాల నిర్వహణ నిధి కోసం ఆయన దాని ని సభలోనే దానిని వేలం చేశారు. శ్రీ విజయ శిఖామణి ఆ గడియారాన్ని రెండువేల అయిదువందల రూపాయలకు వేలక్కించుకొన్నాడు.

ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో సర్వశ్రీ దాశరథి, దివాకర్ల వెంకటావధాని. బోయి భీమన్న శ్రీమతి నాయని కృష్ణకుమారి ప్రభృతులు పాల్గొన్నారు.

సర్వశ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, దేవులపల్లి రామానుజరావు, వి.టి. రెడ్డి, నూకల చిన సత్యనారాయణ ప్రభృతులను శ్రీ మందలి దంపతులు సత్కరించారు.

# ప్రాంతీయతత్వంతో దేశంవిచ్ఛిన్నంకాకుండా కాపాడాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9:

భాషా విభేదాలతో ప్రాంతీయ తత్వాలతో ఈ దేశాన్ని విచ్ఛిన్నం కాకుండా కాపాడవలసిన సమయం ఆసన్నమయిందని జస్టిస్ గవర్నర్ శ్రీమతి కుముద్ బెన్ జోషి రాష్ట్ర ప్రజలకు పిలుపు కత ఉన్నదని ఆమె అన్నారు.

నేటి యువతరానికి స్వాతంత్ర్యోద్యమ చరిత్రను బోధించి వారిని దేశ భక్తి యుత పౌరులుగా తీర్చి దిద్దడంలోనే ఘోరంగా విఫలమయ్యామని ఆమె అంటూ, ఆ దాదాత ప్రభుత్వాలిదేకాక ఈ సమరయోధులది కూడా అన్నారు. దేశంలో పలు ప్రాంతాలలో చెలరేగుతున్న భాషా విభేదాలు, విచ్ఛిన్నకర ఉద్యమాలు జరుగుతుండడం వట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి అవాంఛనీయ ఉద్యమాలను పౌరద్రోహ అనాడు మనం సాదించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలని ఆమె అన్నారు. స్వాతంత్ర్య సమరపోరాటంలో పూజ్య బాపూజీ ఉద్దేశం రాజకీయ స్వాతంత్రమే కాదని. సామాజిక ఆర్థిక స్వాతంత్ర్యాలను కూడా సాదించాలన్నదని ఆయన అశయ మన్నారు. గాంధీజీ కన్నకలలు నిజం చేయాలని ఆమె ప్రజలకు ఉద్బోధించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కార్యదర్శి శ్రీ కాటం లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు.

దేశంలో ప్రాంతీయతత్వం ప్రజ్వరిల్లుతుండటం పట్ల తీవ్ర ఆందోళన వెల్లడించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి జ్ఞానకుమారి హెడ్డా ప్రసంగిస్తూ నేటి యువతరాన్ని పరుషాన రీతిలో నడిపించాల్సిన బాధ్యత స్వాతంత్ర్య యోధులది అన్నారు. నేడు రూపుదిద్దుకుంటున్న వ్యవస్థ గాంధీజీ ఆశయాలకు, కలలకు అద్దం పట్టేదిగా లేదని ఆమె అన్నారు. డా॥ వి. తిరుమలరావు సభికులచేత దేశ సమగ్రతను కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. దేశసమగ్రత, జాతి సమైక్యతను పరిరక్షించడంలో స్వాతంత్ర్య సమర యోధుల పాత్రను వివరించే తీర్మానాలను శ్రీ తిరుమలరావు ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది.

# అక్టోబరు 2న 9 చక్కెర ఫాక్టరీల యాజమాన్యం చెరకు రైతులకు అప్పగింత

హైదరాబాద్, ఆగస్టు 9:

ఈ ఏడాది అక్టోబరు 2 న రాష్ట్రంలోని తొమ్మిది చక్కెర ఫాక్టరీల యాజమాన్యం చెరకు రైతుల పరమవుతుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చెప్పారు.

చెరకు రైతుల సదస్సును శనివారం ఇక్కడ ముఖ్యమంత్రి ప్రారంభించారు. నష్టం మీద నడుస్తున్న మరో తొమ్మిది ఫాక్టరీల పర్యాల పెడుగు పర్చిన అనంతరం వాటిని కూడా చెరకు రైతులకు అప్పగిస్తామని ఆయన అన్నాడు.

రైతులు, పరిశ్రమాధికారుల మధ్య దళారీలను తొలగించడం, రైతులకు తగిన గిట్టుబాటు ధరలు లభించడం, పాలనా యంత్రాంగంలో రైతులు నిజమైన భాగస్వామిని చేయడం కోసం 'కర్షక పరిషత్' ఏర్పాటును తలపెట్టామని ఆయన వివరించారు. చెరకు, పత్తి, పొగాకు రైతులు సంఘాలు కర్షక పరిషత్‌లో కలసి పోతాయని ఆయన చెప్పారు.

రైతులు చక్కెర ఫాక్టరీల నిర్వహణను మెరుగు పరచి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి కోరారు.

మహారాష్ట్రలోని చక్కెర ఫాక్టరీల పని తీరును మన రాష్ట్రానికి చెందిన రైతు బృందాలు అధ్యయనం చేసి తిరిగి వచ్చిన తర్వాత ఈ సదస్సు ఏర్పాటయింది.

చెరకు రైతుల సహకార సంఘాల జాతీయ సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మనోహరరావు ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ కృషిని, ముఖ్యంగా ఇతర రాష్ట్రాలకు రైతు బృందాలను పంపడంలో చూపిన చొరవను ప్రశంసించారు.

# దేశంలో బారి వర్షాలు: 25 మంది మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 9:

దేశంలోని పలు ప్రాంతాలలో గత నాలుగు రోజులలో భారీవర్షాలవల్ల కొండ చరియలు విరిగి ఇళ్లు కూలి. ఇతర దుర్ఘటనల కారణంగా ఇంతవరకు 25 మందికి పైగా మరణించారని, 200మందికి పైగా గాయపడ్డారని ఉక్కడికి వార్తలు వచ్చాయి.

వీరిలో ఎక్కువమంది కేరళలో మరణించారని, గత నాలుగు రోజులలో కేరళలో కనీసం 9 మంది మరణించారని 100 మందికి పైగా గాయపడ్డారని. వారిలో ఎక్కువ మంది విద్యార్థులని త్రివేంద్రం నుంచి అందిన సమాచారం తెల్పుతున్నది.

ఇళ్లు కూలి, చెట్లు, కొండ చరియలు విరిగి పడి వీరు మరణించారు. వివిధ చోట్ల 8 స్కూలు బస్సులు కూలి పోయాయి.

గంగానది వరదనీటిలో ఇద్దరు పిల్లలు మునిగి పోయారని, పలువురు నిరాశ్రయులయ్యారని కలకత్తా నుండి వార్త వచ్చింది. హుల్కా జిల్లాలో 300 గ్రామాలు మునిగి పోయాయి.

గత రెండు రోజులలో గుజరాత్‌లో వేర్వేరుదోల్లు పిడుగులు పడి ఒక స్త్రీ మరణించింది, అదుగురు తీవ్రంగా గాయపడ్డారు. రాష్ట్రంలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

ఇదిలావుండగా బొంబాయి, పరిసర ప్రాంతాలలో తిరిగి మామూలు పరిస్థితులు నెలకొంటున్నాయి. నిన్న భారీ వర్షాల వలితంగా ఈ ప్రాంతంలో 9 మంది మరణించారు. రైళ్ళు కొద్దిగా ఆలస్యంగా నడుస్తున్నాయి.

కర్నాటకలో భారీవర్షాల వల్ల నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. చిక్‌మగళూర్ జిల్లాలో అనేక గ్రామాలు మునిగి పోయాయి

## బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్నం, ఆగస్టు 9:

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన పరిణామంగా వచ్చే 48 గంటలలో ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తాలో విస్తృతంగా వర్షాలు పడవచ్చునని వాతావరణ కార్యాలయం ప్రతినిధి ఒకరు తెల్పారు.

విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో అక్కడక్కడా భారీగానూ, దక్షిణాంధ్ర కోస్తాలో చెదురుమదురుగాను వర్షాలు పడవచ్చునని ఆయన తెల్పారు. విశాఖపట్నంలో ఈ రోజు సాయంత్రం నుండి బాగా వర్షాలు పడుతున్నాయి.

## ఖైదీల తరలింపు

అమృతసర్, ఆగస్టు 9:

ఇప్పటి సెంట్రల్ జైల్లో మూడు రోజులుగా గొడవలు జరుగుతున్న కారణంగా వందమంది ఖైదీలను నాభా, కపూర్ తలా జైళ్ళకు హడావుడిగా తరలించినట్లు అధికార వర్గాలు తెల్పాయి. వీరిలో చాలామంది అనాధారిత సిక్కు విద్యార్థుల సమాఖ్యకుచెందిన వారు.

మన భూములను స్వాధీనం చేసుకుంటారేమో తొందరగా రాజధానుల్లో చేరిపొండి!

# గాంధీ ఆస్పత్రివద్ద పికెటింగ్: 100 మంది డాక్టర్ల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9

రిజర్వేషన్ల పెంపుదలను వ్యతిరేకిస్తూ పికెటింగ్ జరిపినందుకు 100 మంది డాక్టర్లనూ, వైద్యవిద్యార్థులను పోలీసులు నేటి ఉదయం గాంధీ అనుపత్రిలో అరెస్టు చేశారు విరసన జ్వాలలు జంటనగరాలలోని అన్నివైద్యశాలలకు వ్యాపించటంతో చికిత్సా కార్యక్రమాలు దాదాపుగా స్తంభించి పోయాయి.

నేడు కూడ ఆంధ్రప్రదేశ్ సర్వ సంపూర్ణ సమితి కార్యకర్తలు విద్యా సంస్థలన్నింటినీ బహిష్కరించారు.

ఇది ఇలావుండగా సంపూర్ణ సమితికి చెందిన తల్లిదండ్రుల - సానుభూతి పరుల విభాగం స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15) నాడు రాజభవన్‌కు ఊరేగింపుగా వెళ్ళి గవర్నర్ కుముద్ బెన్ జోషికి విజ్ఞాపన పత్రం సమర్పించటానికి నిర్ణయించుకొంది.

''శాంతియాత్ర'' పేరిట ఈ ఊరేగింపును కొనసాగించాలని కూడా ఈ విభాగం నిర్ణయించుకొంది.

స్థానిక ఆంధ్రసారస్వతి పరిషత్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సభలో తల్లి దండ్రుల-సానుభూతి పరుల విభాగం అధ్యక్షుడు శ్రీ సి.పి. సారథి పై విషయాన్ని ప్రకటించారు. ప్రాంతాలవారీగా అన్నిచోట్ల తల్లిదండ్రుల సానుభూతి పరుల కమిటీలను త్వరలోనే ఏర్పాటు చేస్తామనీ, సచివాలయం ముందు రిలే నిరాహార దీక్షలను జరుపుతామని ఆయన తెలిపారు.

రిజర్వేషన్ల పెంపుదలకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న ఈ ఉద్యమానికి తల్లిదండ్రుల విభాగం సంపూర్ణమైన మద్దతు నిస్తుందని శ్రీ సారథి హామీ ఇచ్చారు.

మండలాల ఎన్నికలను దృష్టిలో వుంచుకొనే రిజర్వేషన్లను పెంచారని సంపూర్ణ సమితి వ్యవస్థాపకుడు శ్రీ రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ''పదుగురవర్గాల వారిపై అకస్మాత్తుగా ప్రేమకలిగి ఈ ప్రభుత్వం రిజర్వేషన్లను పెంచిందంటే నమ్మశక్యంకాదు. పెంచిన రిజర్వేషన్లను తగ్గించేదాకా పోరాటం కొనసాగిద్దా''మని పిలుపునిచ్చారు.

''మురళీధరరావుగారు ప్రతికున్నంత కాలం ఈ ప్రభుత్వం చాలా వేధించింది. ఆయన మరణానంతరం నిపేదికను ప్రకటించింది. ఇది చూస్తుంటే మరణించిన తర్వాత పెద్దఎత్తున సంతర్పణచేసినట్లుగా కనిపిస్తోంది. ఏదిఏమైనా ఈ రిజర్వేషన్లను రద్దు చేయాల్సిందే'' నని ఒక సభ్యుడైన శ్రీ ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు.

న్యాయం చేకూరేదాకా కోర్టులోపోరాడుతామనీ, ఉద్యమాన్ని ముందుకు తీసికెళ్ళుతామనీ, వ్యాయవాదిగా తానే ఈ కేసును చేపడతానని న్యాయవాది శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

రేపు మధ్యాహ్నం దిల్‌సుఖ్‌నగర్‌లో కూడ తల్లిదండ్రుల సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు.

## "ముద్దు" పిలుపుపై విమర్శ

పెంచిన రిజర్వేషన్లను తగ్గించే ప్రసక్తి లేనేలేదని ముఖ్య మంత్రి ఒక వైపు స్పష్టం చేస్తుండగా మరోవైపు చర్చలకు రమ్మని విద్యాశాఖ మంత్రి శ్రీ ముద్దు కృష్ణమనాయుడు ఆహ్వానించటంచూస్తుంటే ఈ ప్రభుత్వం రెండు నాల్కల ధోరణిని అవలంబిస్తున్నట్లు కనిపిస్తున్నదని సంపూర్ణ సమితి కన్వీనర్ శ్రీ టి. వెంకటలక్ష్మణరావు విమర్శించారు.

# అణుపరీక్షలపై పర్యవేక్షణ: రాజీవ్ కృషి కొనసాగింపు

మెక్సికోసిటీ, ఆగస్టు 9:

అణ్వస్త్ర విరాయుధీకరణ కోసం అదేశాలు చేస్తున్న ప్రయత్నం తన ప్రభావాన్ని చూపుతోందని అర్జెంటీనా అధ్యక్షుడు అగరాన్యా ప్రభుత్వాల ఆలోచనా ధోరణిలో నేకాక, ఆయాదేశాల సామాన్య ప్రజలలో కూడా మార్పు వస్తోందని భారత ప్రధాని శ్రీ రాజీవ్ అన్నారు.

అణ్వాయుధాలపై పర్యవేక్షక యంత్రాంగం నెలకొల్పాలనే ప్రతిపాదన రూపం దరించటానికి తాము కృషిని కొనసాగిస్తామని ఆయన విలేకరులతో అన్నారు.

మెక్సికోలో మూడు రోజుల పర్యటన కోసం యిక్కడకు వచ్చిన శ్రీ రాజీవ్ వివిధ విషయాలపై విలేకరులు ప్రశ్నలకు సమాధానాలు యిచ్చారు.

సెంట్రల్ అమెరికాలోని యితర ప్రాంతాలలోకాని ఒక దేశంలోని అంతరంగిక వ్యవహారాలలో మరొక దేశం జోక్యం చేసుకోవటాన్ని సహించరాదని ఆయన అన్నారు.

''ఈ రోజు ఒక దేశం - రేపు మరొకదేశం కావచ్చు, మొగికంగా ఒక దేశం వ్యవహారాలలో మరొక దేశం జోక్యాన్ని అనుమతించరాదు'' అని ఆయన చెప్పారు.

ఈ అభిప్రాయంతోనే వివిధ అంతర్జాతీయ సదస్సులలో భారత్, లాటిన్ అమెరికా దేశాల కాంటాడోరా బృందానికి మద్దతు యిస్తోందని శ్రీ రాజీవ్ వివరించారు.

అఫ్ఘనిస్తాన్ పరిస్థితిపై ప్రశ్నకు సమాధానంగా రష్యాయిటీవంకొన్నైనిక దళాలను ఉపసంహరిస్తామని ప్రకటించటాన్ని స్వాగతించారు తమ స్వప్రయోజనం కోసం నేను జరిపిన సంభాషణలలో అఫ్ఘనిస్తాన్‌లో ప్రమాదాన్ని తగ్గించాలనే అభిప్రాయం. వారిద్దరిలో వ్యక్తమైంది. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత తగ్గుతుందనే నేను ఆశిస్తున్నాను.'' అని ఆయన అన్నాడు.

పక్కనున్న దేశాలమధ్య సహకారంలో ప్రగతి పట్ల ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధిచెందిన దేశాలు దురదృష్టవశాత్తు తమ స్వప్రయోజనం కోసం

రేపటి పేజీ చూడండి

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

కృష్ణదేవరాయమండలము,
అనంతపురము.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కృష్ణదేవరాయ మండలము, అనంతపురం జిల్లాలో రాబోవు ఒక సంవత్సరములో డ్రైవర్లు మరియు కండక్టర్ల ఉద్యోగాలకు దినవేతన పద్ధతిపై తర్ఫీదియబడుటకుగాను స్థానిక అభ్యర్థుల నుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఎ) ఖాళీల సంఖ్య డ్రైవర్లు—150 కండక్టర్లు—150

బి) దరఖాస్తు పంపవలసిన చిరునామా : డివిజనల్ మేనేజర్, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి., రామచంద్రనగర్, అనంతపురం—515001.

అనంతపురం జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తు ఫారమును పోస్టుద్వారా ఈ క్రింద తెల్పిన నమూనాలో పై చిరునామా(అడ్రసు)కు పంపవలెను.

దరఖాస్తు ఫారముతో బాటు రు. 10/-(పది రూపాయలు) విలువగల డిమాండు డ్రాఫ్టు "డిప్యూటీ చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసరు, ఏ.పి.యస్.ఆర్.టి.సి., కడప" వారిపేర నగదు చేసుకొనునట్లుగా ఇతరపరచి పంపవలెను. మరి ఏ ఇతర మైన అడ్రసుపై డిమాండ్ డ్రాఫ్టు తీసుకుని ఇతరపరచినను అట్టివారి దరఖాస్తు ఫారము విరాకరింపబడును.

షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు, తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు మరియు మాజీ సైనికోద్యోగులు డిమాండ్ డ్రాఫ్టు జతపరచ నవసరము లేదు

ఈ క్రింద తనపరచిన అర్హతలు కలవాటి మాత్రమే దరఖాస్తు చేయవలయును.

ఎ) డ్రైవరు ఉద్యోగార్హతలు :

1) వయస్సు 1-7-1986 నాటికి కనిష్ట వయోపరిమితి 21 సంవత్సరములు గరిష్టవయోపరిమితి 35సంవత్సరములు. షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగల్లు తెగలు, మరియు వెనకబడిన తరగతుల అభ్యర్థులకు నిర్దేశింపబడిన గరిష్ట వయోపరిమితిపైన 5 సంవత్సరములవరకు సడలింపు ఇవ్వబడును. మాజీ సైనికోద్యోగులకు మిలటరీలో పనిచేసిన కాలము గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఇవ్వబడును కాని ఆ సవరింపు మీద 40 సంవత్సరముల వయస్సు మించరాదు

2) ప్రాంతీయ భాషను అనగా తెలుగు లేదా ఉర్దూ చదవను మరియు వ్రాయను తెలిసియుండవలెను.

3) ఎత్తు 5 అడుగుల 4 అంగుళములకు తక్కువ వుండరాదు. (163 సెంటీమీటర్లు)

4) హెవీ వ్యాసింజరు మోటారు వాహనములు మరియు హెవీ గూడ్స్ వాహనములు నడుపుటలో నైపుణ్యము లేదీ నాటికి వరుసగా 3 సంవత్సరములకు తక్కువ కాకుండా అనుభవం కల్గిన డ్రైవింగు లైసెన్సు కలిగివుండవలెను.

5) అభ్యర్థులు అనంతపురం జిల్లాలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ (వుపాధి కల్పనా కేంద్రం) లో పేరు నమోదుచేసుకొనియుండవలెను.

6) ఎన్నిక కాబడిన అభ్యర్థులు, డ్రైవింగు టెస్ట్‌లో పాసయిన తరువాత 12 వారములు వారి స్వంతఖర్చుపై ఎ.పి.యస్.ఆర్.టి.సి. డ్రైయివింగు స్కూలు, కడపనందు డ్రైయివింగు పొందవలసియుండును.

7) ఎన్నిక చేయబడిన అభ్యర్థులు ప్రవ్రథమముగా దినవేతనము రూ 30/-ల ప్రకారము వుద్యోగములో నియమింపబడుదురు. అవసరమునుగుణంగా వారి వుద్యోగము క్రమబద్ధము చేసి పైము స్కేలు రు. 455-15-575-20-715-20-795 మరియు ఇతర అలవెన్సులు ఇవ్వబడును

బి) కండక్టర్లకు అర్హతలు :

1) వయస్సు 1-7-1986 నాటికి కనిష్ట వయోపరిమితి 19 సంవత్సరములు గరిష్ట వయోపరిమితి 30 సంవత్సరములు. షెడ్యూల్డుకులము/తరగతి మరియు వెనుకబడిన తరగతులకు గరిష్ట వయోపరిమితియందు 5 సంవత్సరములు సడలింపు ఇవ్వబడును, మాజీ సైనికులకు మిలటరీలో పనిచేసినకాలము గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఇవ్వబడును కాని ఆ సడలింపు మొత్తము మీద 40 సంవత్సరముల వయస్సు మించరాదు.

ఈ క్రింది కనీస మార్కులతో ఎస్.ఎస్.సి. లేదా తత్సమానమైన పరీక్ష యందు ఉత్తీర్ణుడై వుండవలెను. మార్కులలెక్కింపు లెక్కకట్టేందుకు హిందీ పరీక్షలో వచ్చిన మార్కులు పరిగణలోకి తీసికొనబడవు.

| | |
|---|---|
| ఎ) షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులకు — | 40 శాతం |
| బి) షెడ్యూల్డ్ కులములకు చెందిన అభ్యర్థులకు — | 50 శాతం |
| సి) వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులకు — | 55 శాతం |
| డి) ఇతర కులములకు — | 60 శాతం |

3) ఎత్తు 5 అడుగులకు తక్కువ వుండరాదు.

4) దరఖాస్తుచేయు అభ్యర్థులు కండక్టరు లైసెన్సు పొందుటకు అర్హత పరిగి యుండవలెను ఎన్నిక చేయబడిన అభ్యర్థులు 30 రోజులలో లేదా అనుమతింపబడిన కాలములో కండక్టరు లైసెన్సు పొందవలెను.

జి) ఎన్నిక చేయబడుటకు ప్రాతిపదిక ;

ఎస్ ఎస్ సి /హెచ్ ఎస్.సి./హెచ్.ఎస్.(యం.పి.) లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణుడైన తేది నుండి ప్రతి సంవత్సరమునకు 1(ఒక)చొప్పున మార్కులు చొప్పున మార్కులు 6 (ఆరు) కు మించకుండా 19నుండి 30 సంవత్సరములు వయస్సు మధ్యగల వారికి మాత్రమే మొత్తంశాతం మార్కులకు కలుపబడును.

6) ఎంపిక కాబడిన అభ్యర్థులు 6 వారములుపాటు పాటు "డ్రైవింగ్ స్కూలు. ఎ పి యస్ ఆర్.టి.సి. కడప నందు వారిస్వంత ఖర్చుపై శిక్షణ పొందవలసివున్నది.

7) ఎన్నిక కాబడి, డ్రైవింగ్ పొందిన అభ్యర్థులు ప్రథమముగా దినవేతనము రు. 25/-ల ప్రకారము వుద్యోగములో నియమింపబడెదరు. అవసరమునుగుణంగా వారి వుద్యోగము క్రమబద్ధము చేయబడి. పైము స్కేలు రు 455-15-575-20-715-20-795 మరియు ఇతర అలవెన్సులు ఇవ్వబడును

సి) రిజర్వేషన్ :

| | | |
|---|---|---|
| డ్రైవర్లు మరియు కండక్టర్లు | షెడ్యూలు తెగటు | 4 శాతం |
| | షెడ్యూల్డు కులాలు | 14 శాతం |
| | వెనుకబడిన తరగతులు | 25 శాతం |

రిజర్వేషను కార్పొరేషన్ మార్గదర్శక సూత్రములకు అనుబంధింపబడును

డి) దరఖాస్తు నమూనా :

1) దరకాస్తు చేయుచున్న వుద్యోగము :
2) దరకాస్తుదారుని పూర్తి పేరు :
3) దరకాస్తుదారుని తండ్రి పేరు :
4) పుట్టిన తేది మరియు వయస్సు :
(1-7-86 నాటికి ధృవీకరణ పత్రము జతపర్చాలి)
5) కులము :
(ఎస్ సి /ఎస్ టి/బి సి. వాడు మండల రెవెన్యూ అధికారి జారీచేసిన సర్టిఫికేటు నకలును జతచేయాలి)
6) విద్యార్హతలు :
(సర్టిఫికేట్ల నకలు జతపర్చాలి)
7) ఎస్ ఎస్ సి. లేదా తత్సమానమైన పరీక్షలో మార్కుల శాతం (కండక్టర్‌లకు మార్కుల జాబితా నకలు జతపరచాలి) :
8) ఎత్తు :
9) డ్రైవింగ్ లైసెన్సు నెం. :

# ది సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల, బాపట్ల

గుంటూరు జిల్లా, పిన్ : 522 101

కావలెను

ఈ క్రిందనీయబడిన ఉద్యోగములకు అర్హత కల్గిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వైస్ ప్రిన్సిపాల్ — 1
ఫిజికల్ డైరెక్టర్ — 1

అభ్యర్థులు స్వదస్తూరితో దరఖాస్తులను పంపి డిగ్రీ సర్టిఫికేట్ నకళ్ళను, బయోడేటాలను, సెక్రటరీ & కరస్పాండెంట్, ది సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల, బాపట్లకు తి. 25-8-1986వ తేది లోపుగా చేరునట్లు పంపవలెను.

(సం.) మేజర్ ఎం. రామారావు,
సెక్రటరీ & కరస్పాండెంట్.

# ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

'A' గ్రేడు మెకానికల్ అప్రంటీసుల వుద్యోగాలనందు నియామకంనకై 1986 జనవరి 12 వ తేది ఆదివారంనాడు నిర్వహించబడిన వ్రాతపరీక్షా ఫలితాలు :

—)(—

'A' గ్రేడు మెకానికల్ అప్రంటీసుల ఉద్యోగాలయందు నియామకం నకుగాను 1986 జనవరి 12వ తేదీ ఆదివారంనాడు నిర్వహించిన వ్రాత పరీక్షకు హాజరైన ఈ క్రింది హాల్‌టికెట్ల నంబర్లుగల అభ్యర్థుల సడలు పరీక్ష నందు వుత్తీర్ణులైనట్లు తాత్కాలికంగా ప్రకటించబడినది, వైస్‌చెయిర్మెన్ మరియు మానేజింగ్ డైరెక్టర్‌వారి కార్యాలయం, ముషీరాబాద్, హైదరాబాద్ వద్ద 1986 అగస్టు 11 నుండి 1986 అగస్టు 14వ తేదీవరకు నిర్వహించబడు ఇంటర్వ్యూలకు హాజరుకావలసిందిగా విజేతలైన అభ్యర్థులకు వ్యక్తిగత కాల్‌లెటర్లు పోస్టుద్వారా యిదివరకే పంపబడినవి.

105 113 119 124 125 129 131 132 134 154 158
164 167 168 169 170 171 174 175 177 184 189
193 194 196 203 222 228 231 237 239 245 250
254 263 264 265 267 268 270 277 280 281 283
285 290 292 298 299 301 308 312 315 317 320
322 333 334 350 365 367 370 374 382 389 396
401 402 403 404 414 415 416 424 429 431 434
438 448 449 454 465 473 476 484 486 489 491
492 493 507 508 516 525 526 531 534 540 541
547 549 551 552 575 587 595 606 612 621 624
631 633 638 647 656 657 661 663 669 678 690
693 694 718 726 729 743 744 745 747 755 756
766 776 788 797 798 803 804 807 809 811 817 827
854 860 878 881 885 886 888 890 899 901 907
912 913 926 939 987 999 1000 14 51 70 73 78
1101 03 14 15 43 48 64 65 66 78 80 97 1209 11
19 31 43 44 46 53 55 61 74 75 82 83 84 87 94
1303 04 06 07 11 13 28 32 35 42 43 46 51 63
69 73 86 87 90 92 1408 10 21 25 30 31 39 41
42 44 54 56 62 74 76 77 1506 15 22 43 52 58
67 80 87 90 93 1600 01 05 17 19 22 23 37 38
40 57 59 72 75 97 98 1700 10 20 24 33 36 43
44 48 51 52 55 57 58 67 72 85 86 94 95 1812
14 18 19 20 22 23 25 26 35 44 51 63 64 69 72
79 80 88 99 1902 06 09 11 16 19 37 57 60 61
66 68 72 73 74 80 83 84 88 90 91 96 97 2001
13 15 17 37 47 59 60 61 77 89 96 99 2106 16
20 23 25 76 78 2203 05 06 07 08 09 12 13 17
21 32 33 45 46 53 54 64 68 70 76 79 81 84 88
89 93.

చీఫ్ పర్సనల్ మేనేజర్

PR/14(94)86PRB

# బాలల "బాలరంజని" మాసపత్రిక

తప్పక చదవండి

హెవీపాసింజరు మరియు గూడ్సు వెహికిల్‌నడిపేందుకు అర్హత పొందిన డ్రైవర్లకు మాత్రమే)

10) మాజీ సైనికోద్యోగులా :
ఎ) సైన్యంలో చేరిన తేది :
బి) సైన్యం నుండి విరమించుకున్న తేదీ :
సి) యుద్ధంలో పాల్గొని వుంటేవాటి ధృవీకరణ :
11) ఎ. ఉపాధి కల్పనా కేంద్రం (అనంతపురం) :
రిజిస్ట్రేషను నెం.(నకలు జతచేయాలి)
బి. రెన్యువల్ తేది :
12) నేటివిటి (స్థలం).....తాలూకా/మండలం.....
జిల్లా.....
(మండలాధికారి స్థాయికి తగ్గని అధికారి జారీచేసిన నేటివిటి సర్టిఫికేటు నకలు జత చేయాలి.)
13) పూర్తి ఇంటిఅడ్రసు :
14) బ్యాంకు డిమాండు డ్రాఫ్టు నెం. :
(డ్రాఫ్టు జతచేయాలి. లేనియెడల ధరఖాస్తు అర్హత కోల్పోవును)

స్థలము :

అభ్యర్థి సంతకము

తేదీ :

దరకాస్తు ఫారముతోపాటు అభ్యర్థుల విద్యార్హతల/వయస్సు/కులము/నేటివిటికి సంబంధించిన సర్టిఫికేట్ల నకలు కాపీలు లేదా ఫోటోస్టాట్ కాపీలు జత చేయాలి. వీటితోపాటు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ రిజిస్ట్రేషన్ కార్డు నకలు మరియు యిటీవల తీయించుకున్న మూడు ఫోటోలు. 'డివిజనల్ మేనేజరు, ఎ.పి.యస్.ఆర్.టి.సి., రామచంద్రనగర్, అనంతపురం' వారి కార్యాలయమునకు తేదీ 20-8-1986 లోగా చేరునట్లు పంపవలెను.

గమనిక :— అర్హత కలిగిన అభ్యర్థులకు మాత్రమే ఇంటర్వ్యూ తేదీ వుదహరిస్తూ ప్రత్యేకంగా తెలుపబడును.

డివిజనల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
హైదరాబాద్

PRI/14 (95) 86 PRB

# ఏజెంట్లు కావలెను

హు కార్పెట్లు, బెడ్‌షీట్లకు ఏజంట్లు కావలెను. దరఖాస్తు చేయండి.

IDEAL TEXTILE
Bhavani-638 301

# స్వాతి వారపత్రిక

విజయవాడలో స్వంత యిల్లు కలిగి, మంచి నడవడిక కలిగిన, నెలకు 1000 రు పైన ఆదాయముకలిగిన M.A.B.ED., చదివిన డ్రైవర్తవ (మాదిగ)యువకునకు అదేశాలకు చెందిన అందమైన, సాంప్రదాయపు కుటుంబమునకుచెందిన వధువు కావలెను. ఉద్యోగినులకు ప్రాధాన్యత. వివరములకు బాక్స్ నెం. 83, ఆంధ్రపత్రిక, విజయవాడ.

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

తప్పక చదవండి

# భూ సేకరణ ప్రకటన

## 5-ఎ నమూనా

రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ

మెమోరాండం నెం. 1679/బి.1[2]/86-1 తేది 29.7.86

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఎక్కువ తక్కువ కేంద్రము నిర్మించు నిమిత్తం అవసరమై వుందని భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగముల క్రింద కలెక్టరు వారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు గూడూరు-సబ్ కలెక్టరును నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసినదిగా ఆదేశించడమైందని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టములోని 6వ విభాగము క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 6వ విభాగము క్రింద 17వ విభాగపు (2)వ ఉపవిభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీనుండి తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును గూడూరు సబ్‌కలెక్టరువారి కార్యాలయంలో ఉంచడమయినది. దానిని కార్యాలయపు పనివేళలలో ఏ సమయములోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

గ్రామము : కారూరు జిల్లా : నెల్లూరు మండలము : తడ

| సర్వే నెంబరు | తరగతి | విస్తీర్ణం | పట్టాదారు పేరు | అనుభవదారు పేరు | సాగు/బీడు |
|---|---|---|---|---|---|
| 250/1ఎ | మెట్ట | ఎ. 4-70 సెం. | ఎ. వి. రామకృష్ణన్<br>ఎ. యం. శ్రీనివాసన్ | ఎ. వి. రామకృష్ణన్<br>ఎ. యం. శ్రీనివాసన్ | సాగు<br>,, |

(సం.) యస్. హనుమంతరావు,
ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి.

# అడిషనల్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కార్యాలయం, భూసేకరణ, ఎం. సి. హెచ్. హైద్రాబాద్

## ఫారం నెం - 5

కాచిగూడా వద్ద రోడ్‌కు పెడ్సు చేయుటలో జంక్షన్‌ను అభివృద్ధిపర్చు ప్రజాహిత కార్యానికి యీ క్రింద చూపిన 8.33 ఉ.గజములు విస్తీర్ణముగల లేదా కొంచెం ఎక్కువగాని లేదా తక్కువగల భూమి అవసరమైవున్నదని భూసేకరణ చట్టంలోని 6వ సెక్షన్ క్రింద రెవెన్యూడిపార్టుమెంటుయొక్క Go.Ms No. 713 తేది. 30-4-1982 క్రింద సంక్రమించిన అధికారరీతి గల్గివున్న హైద్రాబాద్ జిల్లా కలెక్టరు గారు యిందుమూలంగా ప్రకటించుచున్నారు. సదరు చట్టం లోని 4 మరియు 7 సెక్షన్‌ల క్రింద అడిషనల్ స్పెషల్‌డిప్యూటికలెక్టర్, భూసేకరణ (మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్) హైద్రాబాద్ వారిని కలెక్టర్ యొక్క విధులను నిర్వర్తించుటకు మరియు సదరు భూమిని సేకరించుటకు ఉత్తర్వులు తీసుకోవలసిందిగా ఆదేశించడమైనది.

సదరు చట్టంలోని 9 (1) సెక్షన్‌లో తెలిపిన నోటీసును ప్రకటించినతేది నుండి 15 రోజులలోగా సదరుభూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా చట్టంలోని 17వ సెక్షన్‌యొక్క సబ్-సెక్షన్ (1)క్రింద హైదరాబాద్ జిల్లా కలెక్టరు సూచిస్తున్నారు.

భూమియొక్క ప్లాను అడిషనల్ స్పెషల్‌డిప్యూటి కలెక్టర్ భూసేకరణ (మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్), హైదరాబాద్ కార్యాలయం నందు వుంచబడింది. ఆఫీసు వేళలలో ఎప్పుడైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ తాలూకా : ముషీరాబాద్ గ్రామం : శోభగూడ

| భూమి వివరాలు మాగాణి, మెట్ట, ఇనాము లేదా పోరంబోకు సర్వే నెం. లేదా సైమాష్ నం. లేదా T.S.నం. | యజమాని లేదా ఆక్రమణదారు పేరు | తీసికోనున్న విస్తీర్ణం |
|---|---|---|
| హెచ్. నెం. 3-5-1145 లోని ఖాళీ స్థలం (టి. ఎస్. నెం. 176/బి బ్లాక్ నెం. 'E' వార్డ్ నెం. 195 లోనిది) | శ్రీ సయ్యద్ ముర్తుజా (యజమాని) (టి. ఎస్. ఆర్. రిజిష్టరు నందు కాలం నెం. 10లో 'అబాడీ' చూపబడింది. మరియు కాలం నెం. 20 శ్రీ మోహన్‌సింగ్‌ను అనుభవదారుగా చూపబడింది. | 8.33 చ. గజములు |

(సం) అడిషనల్ స్పెషల్ డిప్యూటికలెక్టర్
ఎల్. ఎ., ఎం. సి. హెచ్. యూనిట్ - ii
హైదరాబాద్

(సం) కలెక్టర్
హైదరాబాద్ జిల్లా

# అడిషనల్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కార్యాలయం, భూసేకరణ, ఎం. సి. హెచ్., హైద్రాబాద్.

## ఫారం - 2ఎ

1922 చట్టంXXXVIII ద్వారా సవరించిన1983చట్టం I యొక్క సెక్షన్ 4 క్రింద జారీచేయబడిన నోటిఫికేషన్

ఈ దిగువ షెడ్యూలులో నిర్దేశించిన హైదరాబాద్ జిల్లా, ముషీరాబాద్ రెవెన్యూ మండలం, శోభగూడ గ్రామంలోని భూమి ప్రజాహితకార్యాలకు అనగా కాచిగూడ క్రాసిరోడ్డు వద్ద రోడ్డు పెడ్సుచేయు సందర్భంలో జంక్షన్‌ను అభివృద్ధిపై రెవెన్యూ డిపార్టుమెంటు జి. ఓ. ఎం. ఎస్. నం. 713 తేది. 30-4-82క్రింద గల ప్రభుత్వ అధికారాలను వినియోగిస్తు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ వారిచేసినందు వల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టం ద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టం (1) యొక్క 4 (1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో యిందును పనిచేస్తున్నవారికి ఎదుట ఓ మిత్తము యిందుమూలంగా నోటీసులు జారీచేయడమైనది, సదరుచట్టంలోని 4వ విభాగపు (2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనవలసిందిగా అదనపు ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ భూసేకరణ (మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్) హైదరాబాదు గారిని, ఆయన సిబ్బంది మరియు పనివారలను సదరు జిల్లా కలెక్టర్ ఇందుమూలంగా అధికారమిచ్చియున్నారు. ఆ చట్టంలోని 17 సెక్షన్ 4 సబ్ సెక్షన్ క్రింద యీ కేసు యొక్క అత్యావశ్యకతను దృష్టిలో వుంచుకొని సదరు చట్టంలోని 5 (ఎ) విభాగం యొక్క నిబంధనలు యీ కేసు విషయంలో వర్తించవని సదరు జిల్లా కలెక్టర్ ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ తాలూకా : ముషీరాబాద్ గ్రామం : శోభగూడ

| భూమి వివరము మాగాణి లేదా మెట్ట, ఇనాము లేదా పోరంబోకు సర్వే నం. లేదా సైమాష్ నం. | యజమాని లేదా ఆక్రమణదారు పేరు | తీసికోనున్న విస్తీర్ణం |
|---|---|---|
| హెచ్. నెం. 3-5-1145 లోని ఖాళీ స్థలం (టి. ఎస్. నెం. 176/బి బ్లాక్ నెం. E వార్డ్ నెం. 195లోనిది) | శ్రీ సయ్యద్ ముర్తుజా (యజమాని) (టి. ఎస్. ఆర్. రిజిష్టరు నందు కాలం నెం. 10లో 'అబాడీ' చూపబడింది. మరియు కాలం నెం. 20 శ్రీ మోహన్‌సింగ్‌ను అనుభవదారుగా చూపబడింది) | 8.33చ. గజములు |

(సం) అడిషనల్ స్పెషల్ డిప్యూటికలెక్టర్.
ఎల్. ఎ., ఎం. సి. హెచ్. యూనిట్ - ii
హైదరాబాద్

(సం) కలెక్టరు
హైదరాబాదు జిల్లా

# కేరళ స్టేట్ లాటరీస్

No. Pub. 247/Results/86/DSL Dt. 5-8-1986

తేది. 5-8-1986 న మార్‌తోమా హైస్కూలు ఆడిటోరియం, పత్తనం తిట్ట, పత్తనం తిట్ట జిల్లాలో జరిగిన 247 వ డ్రా ఫలితములు.

మొదటి బహుమతి— రూ. 7,00,000/- S-397118

కన్సోలేషన్ బహుమతి L-397118 M-397118 O-397118
రు. 1000 P-397118

రెండవ బహుమతి— రు. 50,000/- L-122336

| మూడవ బహుమతి | L | M | O | P | S |
|---|---|---|---|---|---|
| రు. 10,000/- | 172468 | 300613 | 234254 | 159995 | 433914 |
| 4వ బహుమతి | 453340 | 197976 | 308314 | 185706 | 331918 |
| రు. 1000/- | 525616 | 147072 | 145883 | 147130 | 377800 |
| | 550167 | 514773 | 193268 | 369310 | 285511 |
| | 411501 | 251618 | 272870 | 363112 | 526907 |
| | 479957 | 325171 | 217465 | 325181 | 296072 |
| 5వ బహుమతి | 542401 | 384263 | 361852 | 203976 | 302391 |
| రు. 500/- | 167050 | 201956 | 349020 | 171788 | 195389 |
| | 382518 | 530051 | 472159 | 113064 | 416106 |
| | 293118 | 486969 | 392762 | 331124 | 342529 |
| | 587588 | 513969 | 215567 | 313683 | 163999 |
| | 440145 | 148437 | 457414 | 466588 | 140125 |
| | 454625 | 388427 | 344415 | 394180 | 151912 |
| | 142773 | 557111 | 415036 | 187293 | 473500 |
| | 122283 | 278613 | 123247 | 367473 | 344339 |
| | 137987 | 542134 | 201312 | 234315 | 341722 |

ఆరవ బహుమతి రు. 100/- వంతున మొదటి బహుమతి చివరగల మూడు సంఖ్యలు 118తో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

ఏడవ బహుమతి రు. 50/- వంతున 2వ బహుమతి చివర గల మూడు సంఖ్యలు 336 తో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

ఎనిమిదవ బహుమతి రు. 10/- వంతున చివరి రెండు సంఖ్యలు 02 తో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

తొమ్మిదవ బహుమతి రు. 5/- వంతున చివరి రెండు సంఖ్యలు 01 07 మరియు 12తో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

బహుమతి విజేతలు గెలుపొందిన టిక్కెట్ల వెనుకవైపున తమ సంతకం చేసి లేదా వేలిముద్రవేసి పూర్తిపేరు అడ్రసు వ్రాయవలెను. గెలుపొందిన టిక్కెట్లను డైరెక్టరేట్ ఆఫ్ స్టేట్ లాటరీస్, త్రివేంద్రంవారికి దాఖలుపరచవలెను. మొదటి బహుమతి విజేత తన పాస్‌పోర్టుసైజు ఫోటోలు రెండింటిని దాఖలుపర్చవలెను. రు. 1000 రు. 500 రు. 100 రు. 50 రు 10 రు. 5 గెలుపొందిన ఢిల్లీ పరిసర ప్రాంతములవారికి బహుమతి మొత్తము లాటరీ ఆఫీసరు (కేరళ) న్యూఢిల్లీవారు చెల్లించెదరు. రు. 10 రు 5లు బహుమతి గెలుపొందిన బెంగుళూరు పరిసర ప్రాంతాలవారికి లాటరీ ఆఫీసరు (కేరళ) బెంగుళూరు వారుచెల్లించెదరు. రు. 10 రు. 5లు బహుమతి గెలుపొందిన టిక్కెట్లను పైకరించి తక్షణమే బార్జీలు రు. 0-50పైసలు మినహాయించుకొని బహుమతి మొత్తం చెల్లించడానికి ఏజెంట్లు కూడా అనుమతింపబడివున్నారు. ఫలితాల ప్రకటనలో ఎంతో శ్రద్ధగల్గి కొనబడినది. అయినప్పటికీ విజేతలు కేరళ ప్రభుత్వ గెజెట్‌లో తమ నెంబరు పరిశీలించుకొనవలెను

గరిష్ట సంఖ్యలో టిక్కెట్లు అమ్మినందుకు ఏజెంటు బహుమతికి అర్హులైన ఏజెంటులు

(1) ఎం. మహమ్మద్‌ఖాన్ అండ్ బ్రదర్స్, లక్కీ సెంటర్, ఈస్టోర్డు, త్రివేంద్రం— రు. 2000 (2) సి. విద్యాధరన్, మంజులేశ్వరి, కెట్టకోడ్, అలెప్పి- రూ. 1000 (3) మెస్సర్స్ పి. ఎం. అబన్న&కో. స్టేట్ లాటరీ డిస్ట్రిబ్యూటర్స్, హంపన్‌కట్ట, మంగళూరు - 575001 - రు. 1000 (4) పి జి. వి. ఎయ్. ధన్య లాటరీస్, బెనర్జీ రోడ్, ఎర్నాకుళం - రు. 500. (5) జి ఎస్. బాటియా, బాటియా, లక్కీ సెంటర్, న్యూగుజరాతీ కాటన్‌మిల్ ఎదుట ఎల్లా రోడ్, అహమదాబాద్-10. -రు. 500. (6) ఎస్. ఎస్. మణియన్, హౌస్ ఆఫ్ లాటరీస్, 13/253, జి.బి. రోడ్, పాల్గాట్ - రు. 250. (7) ఎస్ కె కుమార్, కేరాఫ్ విజయ ట్రైలర్ సర్వీస్, ఉప్పల్లై, పి.ఒ.పి. బి. నెం. 9, రాజకోట్-360490- రు. 250. (8) సుమతి ఎన్ నాయర్, కేరాఫ్ వి. ఎన్. నాయర్, సాల్ట్‌లేక్, సెక్టారు-1, బ్లాకు-డి డి 34, కలకత్తా-64-రు. 200.

అదృష్ట దేవత మిమ్ము వరించే తమవరి
తేది 20-8-1986.
248 వ డ్రా లో
మొదటి బహుమతి రు. 7 లక్షలు
100 టిక్కెట్లు గల ప్రతి బ్లాకులో 4 బహుమతులు.
టిక్కెట్లు T, U, W, X మరియు Y సీరీస్‌లలో లభించును
టిక్కెట్ వెల : రు. 2/- మాత్రమే
Gram : 'KERLOT' Phone : 65230/65193/63448

సి.వి. థామస్,
డైరెక్టోరేట్ ఆఫ్ స్టేట్ లాటరీస్, వికాస్ భవన్, త్రివేంద్రం-695033

## జూనియర్ కాలేజీ అడ్మిషన్లలో అవకతవకలు

మహబూబ్‌నగర్, ఆగస్టు 9

స్థానిక బాలుర జూనియర్ కాలేజీ, ఎం. వి ఎస్. జూనియర్ కాలేజ్ ప్రవేశాలలో అవకతవకలు జరిగినట్టు విద్యార్థులు, వారి తలిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రవేశాల సందర్భంగా మొదటి మూడు జాబితాలకు మెరిటు పద్ధతిని అచ్చితంగా పాటించారు. కాని స్పాటు అడ్మిషన్ వ్యవహారంలో ఈ రెండు కాలేజీల ప్రిన్సిపాల్లు ప్రజాప్రతినిధులు. ఉన్నతాధికారుల నిపాదులకు తలవొగ్గినట్టు తెలిసింది. జిల్లా విద్యాశాఖాధికారి స్థానికంగా వుంటూనే ఈ అవకతవకలను పట్టించుకోనందుకు విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఏడాది జూనియర్ కాలేజీ ప్రవేశాలకు ఏర్పడిన రద్దీ యింతింతని చెప్పరానిది. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఈ జిల్లా రాష్ట్రి వ్యాప్తంగా ప్రథమస్థానం ఆక్రమించింది. పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరిగిన జూనియర్ కాలేజీలో పట్ల సంఖ్య పెరగకపోవడంతో ప్రవేశాలకు రద్దు ఏర్పడింది. మూడో లేదా కంపార్టుమెంటులో పాసయిన వారికి సీట్లు అసలే దొరకడం లేదు.

పట్టణంలోని మూడు జూనియర్ కాలేజీలలో ఒకటి బాలికలకు ప్రత్యేకం ఈ మూడింటిలో ఇంటర్ మొదటి సంవత్సరం వివిధ సెక్షన్లలో 1972 సీట్లుండగా 8440 మంది విద్యార్థులు ప్రవేశాలకోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. అంటే, అందుబాటులో వున్న ప్రతి సీటుకు యించు మించు ఐదున్నర మంది చొప్పున ప్రవేశాలకోసం అర్రులుచాస్తున్నారన్నమాట ప్రవేశాలకు రద్దు ఏర్పడి పోటీ పెరగడంతో స్పాటు అడ్మిషన్లలో విపర్యులకు అవకాశం ఏర్పడె వలుకుపడి వున్నవాడు సీట్లు సాధించుకోగలిగాడు.

## డాక్టరు కావాలి

శింగనమల, ఆగస్టు 9:

మండల కేంద్రమయిన శింగనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రత్యేకంగా డాక్టరును, సిబ్బందిని నియమించాలని ఆ గ్రామ సర్పంచ్ శ్రీ ఎన్. సాంబమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు ఆరోగ్య కేంద్రం ప్రారంభించినప్పటి నుంచి వారానికి కేవలం రెండు రోజులు మాత్రమే డాక్టరు వస్తున్నారని ఆయనన్నాడు సమితి పరిధిలోని మిగిలిన మండల కేంద్రాలలో డాక్టర్లు రోజు విడిచి రోజు రోగులను పరీక్షిస్తున్నారని, శింగనమల డాక్టరు మాత్రం గత 15 రోజులుగా రావడం లేదని సర్పంచ్ అన్నారు.

ప్రభుత్వం మందులు సరఫరాచేస్తున్న డాక్టరు సక్రమంగా రాని కారణంగా రోగులకు మందులు అందడం లేదని ఆయన అన్నాడు. (కం)

## 'ఆంధ్రపత్రిక' వార్తపై అధికారుల చర్య

# బాలురసొమ్ము మింగిన బాలయ్య ఉద్యోగం ఊడింది

విజయవాడ, ఆగస్టు 9:

గిరిజన విద్యార్థుల ఉపకారవేతనాలను స్వాహా జేసిన టీచరు బాలయ్యను నిర్బంధంగా పదవీ విరమణ చేయించాలని జిల్లా విద్యానిశాఖాధికారి సూచించారు అతడు కాజేసిన డబ్బును అతడి పెన్షను గ్రాట్యుటీ నుంచి వసూలు చేయాలని కూడా ఆదేశించారు. ఎల్లారెడ్డి సమితి తిమ్మారెడ్డి పేట ప్రయిమరీ స్కూలులో బాలయ్య టీచరు.

"బాలుర సొమ్ము మింగిన బాలయ్య" శీర్షికతో ఆంధ్రపత్రిక ప్రచురించిన వార్త ఆధారంగా అధికారులు దర్యాప్తు జరిపి అతడు డబ్బు కాజేసినట్టు ధృవీకరించుకున్నారు. బాలయ్యకు సహకరించిన మరి కొందరు ఉద్యోగుల మీద కూడా తర్య తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రభుత్వానికి సిపారసుచేశారు. బాలయ్యను సహకరించి స్వాహా చేసిన డబ్బులో వాటా పంచుకున్నవనే ఆరోపణ మీద జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయం సీనియర్ అసిస్టెంటు సుబ్బారావును కూడా సంబంధిత అధికారులు సస్పెండు చేశారు.

వాస్తవానికి తిమ్మారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో ఒక్క గిరిజన విద్యార్థి కూడా లేదు. అయినా 1980-81లో 16 మంది, 1981-82లో 19 మంది, 1982-83 లో 70 మంది, 1983-84 లో 194 మంది 1984-86 350 మంది గిరిజన విద్యార్థుల పేరిట బాలయ్య మొత్తం 25 వేల ఏడు వందల రూపాయలు మంజూరు చేయించుకున్నాడు. పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలకోసం మరో రూ. 22 వేల ఎనిమిది వందలు తీసుకున్నాడు. అదికాదు విచారణలో వెల్లడయిన వివరాలివి.

మరో విశేషం ఏమిటంటే, ఈ పాఠశాలలో బదో తరగతి వరకే వున్న ఆరో తరగతి చదువుతున్న విద్యార్థుల పేరిట కూడా ఉపకారవేతనాలు తీసుకున్నారు. బోగస్ పేర్లమీద ఉపకార వేతనాలు మంజూరు చేసిన జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయం సీనియర్ అసిస్టెంటు సుబ్బారావుకు అతడి వాటాగా వంపిన డబ్బును బాలయ్య వద్ద ఎం. ఓ. రశీదులున్నట్టు విచారణలో రుజువైంది. డబ్బు మంజూరయ్యాక వెంటనే రావలసిందని సుబ్బారావు బాలయ్యకు వ్రాసిన ఉత్తరం కూడా లభించింది.

వాస్తవాలను తెలుసుకోకుండా బాలయ్య సమర్పించిన ఉపకార వేతనాల దరఖాస్తులను ధృవీకరించిన ఎల్లారెడ్డి సమితి మండల వికాసాధికారి. సమితి విద్యావిస్తరణాధికారి మీద కూడా జిల్లా అధికారులు తర్యలు తీసుకోవున్నట్టు తెలిసింది. (వి)

## గడ్డం పనికి అడ్డం

మద్రాసు, ఆగస్టు 9:

డ్యూటీలోవున్న పారిశ్రామిక రక్షణ దళం పోలీసు అధికారి మతపాతి పదికపై గడ్డం పెంచవచ్చా కూడదని మద్రాసు హైకోర్టు జడ్జి శ్రీ ఎన్. మోహన్ అన్నారు.

తిరుచ్చి భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌లో పని చేస్తున్న సబ్‌ఇన్స్పెక్టర్ ముస్తాఫా పాషా 1984 డిసెంబరు 3న. తాను హజ్ యాత్రలో పాల్గొనబోతున్నందున గడ్డం పెంచడానికి అనుమతి యివ్వాలని అధికారులకు దరఖాస్తు చేశాడు. డిసెంబరు 4 నుండి 45 రోజులు గడ్డం పెంచడానికి అనుమతి మంజూరు చేసి తరువాత తీసివేయాలని అధికారులు తెలిపారు. కాని యాత్ర వాయిదా పడినందున మరి కొంత కాలం గడ్డం పెంచడానికి అనుమతి యివ్వాలని పాషా కోరాడు. దీనికి అధికారులు అనుమతించలేదు. గడ్డం తీసివేసి డ్యూటీకి హాజరు కావాలని అధికారులు పాషాను ఆదేశించారు.

గడ్డం పెంచడం ముస్లిలం మత ఆచారమని కనుక తనకు అధికారులు అనుమతి యివ్వాలని పాషా కోరాడు. అందుకు అధికారులు తిరస్కరించిన 1985 ఫిబ్రవరి 22నాటికి గడ్డం తీసివేసి పనికి హాజరుకావాలని పాషాను ఆదేశించారు. లేకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

దీనితో పాషా ఇది రాజ్యాంగంలోని 25వ అధికరణ విరుద్ధమని కోర్టులో రిట్ దాఖలుచేశాడు. కేసును విచారించిన జడ్జి బురాన్‌లో గడ్డం పెంచాలనే నిర్బంధం ఏదీలేదని ఇదే విధమైన కేసులో కేరళ హైకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. గడ్డం పెంచడం ఉపవాసం వుండడం ఇస్లాంమతంలో నిర్బంధంకాదని అన్నారు. సర్వీసు నిబంధనల ప్రకారం గడ్డం తీసివేయడం కూడా యూనిఫారంలో ఒక భాగమేనని మత ప్రాతిపదికపై కాస్త్యంగా గడ్డం పెంచాలని పాషాకోరడం సరియైనదికాదని జడ్జి అన్నారు.



చేపలుపట్టుకునే గంగపుత్రుల జన్మహక్కును కాలరాస్తూ చెరువులు, కుంటల బహిరంగ వేలం నిర్ణయానికి నిరసనగా నిజామాబాద్‌లో మత్స్య పారిశ్రామికుల ఊరేగింపు.

# ప్రమోషన్‌లకు కూడా రిజర్వేషన్‌లు కావాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9:

ప్రభుత్వోద్యోగుల ప్రమోషన్ల విషయంలో యస్. సి. యస్. టి. వారిలాగే వెనకబడిన తరగతుల ఉద్యోగులకు కూడా రిజర్వేషన్లు పాటించాలని అఖిల భారత షెడ్యూల్డు కులాల, తెగల, వెనుకబడిన తరగతుల మైనారిటీల ఉద్యోగుల సంక్షేమ సంఘం సమాఖ్య రాష్ట్రశాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ ఆర్. సూర్యనారాయణ శనివారం ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఎంచడం పట్ల హర్షం వ్యక్తం చేశాడు అయితే ప్రమోషన్ల విషయంలో కూడా ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన కోరాడు.

రిజర్వేషన్ల సౌకర్యం పొందడంపై విధించిన ఆదాయ పరిమితిని తీసివేయాలని ఆదాయంతో నిమిత్తం లేకుండా రిజర్వేషన్లు అమలుపర్చాలని శ్రీ సూర్యనారాయణ కోరాడు.

ప్రభుత్వం విధించిన ఆదాయ పరిమితి వల్ల నాగ్గవ తరగతి ప్రభుద్యోగికి కూడా రిజర్వేషన్లు లభించవని అయన పేర్కొన్నారు. ఆదాయ పరిమితి తీసివేయాలని కోరుతూ ఆం.ప్ర. సమష్టి సంగ్రామ పరిషత్ చేస్తున్న శాంతియుత ఉద్యమాన్ని తాము వ్యతిరేకిస్తామని, సమష్టి సంఘర్షణ సమితి అందోళనను వ్యతిరేకిస్తామని అయన ప్రకటించారు. బంద్ జరుగగానే దానిని ప్రజల నిరసనగా భావించరాదని, వ్యాపారులు ఉద్యమకారులకు భయపడి షాపులను మూసేశారని అయన చెప్పారు.

రిజర్వేషన్ల వ్యతిరేకోద్యమం వెనుక అన్నిరాజకీయ పార్టీహస్తం అందని అయన ఆరోపించారు.

మురళీధరరావు కమీషన్‌కు కార్యదర్శిగా పనిచేసిన శ్రీ సత్యమూర్తి విలేకరులతో ఈసందర్భంలోనే మాట్లాడుతూ అదాయపరిమితి ఉండాలని కమీషన్ సూచించలేదని అన్నాడు. వెనుకబడిన తరగతుల జాబితాలోని గ్రూప్-ఏలో కమీషన్ 38 కులాలనే చేర్చిందని అయితే ప్రభుత్వం మరో 44 కులాలను అదనంగా చేర్చిందని అయన అన్నాడు.

## ఏ.పి. బి.సి. ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

రిజర్వేషన్లకు మద్దతుగా ఆం.ప్ర. బి.సి. సంఘం ఈ నెల 12వ తేదీన నిర్వహించే ర్యాలీలో వెనుకబడిన తరగతులకు చెందిన ఉద్యోగులు పాల్గొనాలని ఆం.ప్ర. బి.సి.ఉద్యోగుల సంక్షేమ సంఘం నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఈనెల పదకొండవ తేదీన ఐదున్నరగంటలకు బి.సి.ఉద్యోగుల సమావేశం పర్వానా హోటలో జరుగుతుందనీ, అందరూ హాజరుకావాలని సంఘం కన్వీనర్ ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు యస్. శేషంరాజు, టి. మునుస్వామిలు తెలిపారు.

## ఎన్. .టి ఆర్. కు మద్దతు నివ్వండి

బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న శ్రీ ఎన్. టి. రామారావు ప్రభుత్వానికి పూర్తిమద్దతు ప్రకటించాల్సిందిగా బి.సి., యస్. సి., యస్.టి. హక్కుల పరిరక్షణ మండలి, వెనుకబడిన తరగతుల ప్రజలకు విజ్ఞప్తి చేసింది. విన్న జరిగిన మండలి సర్వసభ్య సమావేశం ఈ మేరకు తీర్మానం చేసిందని మండలి నిర్వాహక కార్యదర్శి శ్రీ ఎం. నాగభూషణగౌడ్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి యస్. బాలిపోచయ్య అధ్యక్షత వహించారు.

## ఎ.సి.బి. వలలో రాజమండ్రి ఇంజనీర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9:

ఒక నివాస గృహానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి లంచం తీసికున్న అసిస్టెంట్ ఇంజనీర్‌ను అవినీతి నిరోధక శాఖ సిబ్బంది పట్టుకొంది.

రాజమండ్రిలోని విద్యుత్ సరఫరా విభాగంలో పనిచేసే అసిస్టెంట్ ఇంజనీర్ అర్. ప్రసాదరావు ఒక వ్యక్తినుంచి రు. 150లు లంచంగా తీసికొని అక్రమంగా విద్యుత్ సరఫరాచేయటానికి అంగీకరించినప్పుడు పట్టుకోవటం జరిగిందని అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్ తెలిపారు.

ఇది ఇలావుండగా విశాఖ ఉక్కుకర్మాగారంలోని పునరావాసశాఖకు చెందిన మాజీ ఇంజనీర్, ప్రస్తుత రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎస్. చంద్రనారాయణమూర్తి పెట్టుకున్న పిటిషన్‌ను అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు చెందిన న్యాయమూర్తి శ్రీ మిశ్రా తోసివేసివచ్చారు.

పెద్ద అక్రమ ఆస్తులు శ్రీ చంద్రనారాయణమూర్తి వద్ద బయల్పడటంతో ప్రమేయం అయిన్న సస్పెండ్ చేసినట్లు శ్రీ సుశీల్‌కుమార్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ కొత్త సభ్యుల ప్రమాణం

బోధన్, ఆగస్టు 9

స్థానిక లయన్స్ క్లబ్బు కార్యవర్గానికి ఎన్నికయిన నూతన సభ్యులతో లయన్ డాక్టర్ వసంత రెడ్డి ప్రమాణం చేయించారు. పదవీ విరమణ చేస్తున్న క్లబ్బు అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మణరావు సేవలను వక్తలు ప్రశంసించారు. కొత్తగా ఎన్నికయిన అధ్యక్షుడు శ్రీ కె.అశోక్ క్లబ్బు ఆశయాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయగల సన్నారు.

బోధన్ లయన్స్ క్లబ్బు యిటీవలనిర్వహించిన పోలియో నిర్మూలన శిబిరం మాదిరి శిబిరాలను భవిష్యత్తులో కూడా ఏర్పాటు చేస్తుందని అధ్యక్షత వహించిన లయన్ డాక్టరు వసంతరెడ్డి చెప్పారు. సాంఘిక సేవా కార్యకలాపాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఎనిమిది అంశాల కార్యక్రమాన్ని సభ్యులు హృదయ పూర్వకంగా పాటించాలని ముఖ్య అతిథి డా. ఎ.ఎస్. శ్రీధరరావు ఉద్బోధించారు.

డాక్టరు శ్రీధరరావు మొదట సరస్వతీ శిశుమందిరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంచారు. రక్తదానం చేసిన మధుమాలంత, గిరిరాజ డిగ్రీకాలేజి విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. కార్యదర్శి లయన్ నాగరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎర్రచందనం రక్షణకు ప్రత్యేక దళం ఏర్పాటు

తిరుపతి, ఆగస్టు 9:

ఎర్రచందనం చెట్లను అక్రమంగా నరకగొట్టి దొంగరవాణా చేస్తున్న స్మగ్లర్లను అరికట్టడానికి చిత్తూరు కేంద్రంగా ఒక ప్రత్యేక అటవీరక్షణ దళాన్ని ఏర్పాటు చేస్తాడు. ఈ దళానికి అధునాతన కమ్యూనికేషన్ పరికరాలను సమకూరుస్తామని అటవీ శాఖా మంత్రి శ్రీ మహిపాల్ రెడ్డి తెలిపాడు.

అంతర్జాతీయ మార్కెట్లలో ఎర్రచందనానికి టన్నుకు రు. 40 వేలకు పైగా ధరవుంది. చిత్తూరు, కడప జిల్లాల సరిహద్దులలో తిరుమల కొండం అటవీ ప్రాంతంలో ఎర్రచందనం ఎక్కువగా పెరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి విదేశీ మారక ద్రవ్యం సమకూర్చే విలువైన ఎర్రచందనం అక్రమ రవాణా దారుల చేతికి చిక్కకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఏర్పాటు యించింది.

## "ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ" ప్రతుల స్వాధీనం

భువనేశ్వర్, ఆగస్టు 9

"అశ్లీల విషయాలు" వున్నాయనే ఆరోపణతో బొంబాయి నుండి ప్రచురితమయ్యే "ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా" రాజా పంచక కాపీలను భువనేశ్వర్‌లో, ఒరిస్సాలోని యితర పట్టణాలలో పోలీసులు స్వాధీనంచేసుకున్నారు.

## గంగపుత్రుల నిరసన

విజయవాడ, ఆగస్టు 9

చెరువులు కుంటలలోని చేపలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వేలం పద్ధతికి నిరసనగా గంగపుత్ర కార్యాచరణసమితి ఆధ్వర్యంలో నాలుగువేలమంది మత్స్యకారులు ఊరేగింపు తీశారు. కలెక్టర్‌కు వినతి పత్రం యిచ్చారు. వేలం పద్ధతిని ఉపసంహరించుకోవాలని వినతి పత్రంలో కోరారు. (వి)

## వేరుశనగ పొట్టుకుప్ప మీదపడి ఒకరి మృతి

కదిరి, ఆగస్టు 9:

స్థానిక వేరుశనగ ఫ్యాక్టరీలో 30 అడుగుల ఎత్తున్న పొట్టుకుప్ప దొర్లిమీద పడగా 30 ఏళ్ల రామయ్య అందులో కూరుకుపోయి ఊపిరాడక చనిపోయాడు. సబ్‌ఇన్స్పెక్టరు బి. కె. సుబ్రమణ్యం కేసు దర్యాప్తు చేస్తున్నారు. (కం)

# తిరుమల బస్సుల జాగు నివారణ

తిరుపతి, ఆగస్టు 9:

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, తిరుమల తిరుపతి బస్ స్టేషన్లనుండి హైవేరోడ్ మీద నడిచే బస్‌ల రాకపోకలలో జరుగుతున్న అలస్యం వట్ల తగు జాగ్రత్తలు వహిస్తున్నది. యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ప్రయాణికులు ముందు టిక్కెట్ కోసం ఆ తరువాత బస్ కోసం దాదాపు 4 గంటల సేపు వేచి యుండవలసి వస్తోందని ఇటీవల తాము జరిపిన ఒక పరిశీలనలో వెల్లడయినట్లు కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ పి. విజయరామారావు తెలిపాడు.

తాను ప్రశ్నించిన ప్రయాణికులు కూడా అలస్యం విషయమే ఫిర్యాదు చేసారని అయన పేర్కొన్నారు. రద్దీగా ఉన్నరోజుల్లో కూడా యాత్రికులు గంటకంటే ఎక్కువసేపు వేచిఉండే అవసరం లేకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు అయన ఇటీవల ఇక్కడి విలేఖర్లతో చెప్పారు. ఇందుకుగాను తీసుకునే వివిధ చర్యల గురించి అడగ్గా వివిధ ప్రాంతాలనుండి తిరుపతి వచ్చే బస్సులను తిరుపతి బస్‌స్టేషన్‌లో కొంచెం సేపు ఆపి, ఆతరువాత సూటిగా వాటిని కొండమీదకు వెళ్ళడానికి అనుమతి నివ్వడం సిబ్బంది మార్పుకు అనుమతి నివ్వడం, భద్రతకు ఎటువంటి అంతరాయం కలుగకుండా సమయానికి చేరుకునేట్టుగా ఎక్కువమంది ప్రయాణికులను చేరవేసే బస్‌లను ఏర్పాటు చేకు విషయమై ఆలోచిస్తున్నామని అయన వివరించారు.

ఉదయం 7 గంటలనుండి 11 గంటల మధ్యకాలంలో వివిధ ప్రాంతాల నుండి రైళ్ళు తిరుపతికి ఎక్కువగా వస్తాయని, అప్పుడు రద్దీ ఎక్కువ పుండటం వలన ఆ సమయంలో తిరుమలకు వెళ్ళేబస్సుల సంఖ్యను పెంచవలసిన అవసరం వున్నదని అయన అన్నారు. తుదినిర్ణయంచేసే ముందు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బోర్డు సమావేశంలో ఈ సమస్యం గూర్చి చర్చిస్తూంది అని రావు అన్నారు.

## సిటీ సర్వీసుల పెంపు ప్రశ్నేలేదు

ఇంత వరకు జాతీయం చేయని బస్సు రూటులను ఈ సంవత్సరం జాతీయం చేయటానికి కార్పొరేషన్ ప్రగతి సాధిస్తుందని ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. మేనేజర్ శ్రీ విజయరామారావు అభిప్రాయం వ్యక్తం చేసాడు. కమిటీ వ్యవహారాలు. కోర్టు లావాదేవీలవల్ల ఆలస్యమయిందనీ రావు అన్నాడు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ నగరాలలో సిటీబస్సులను ప్రవేశ పెట్టే అవకాశంలేదని రావు విలేఖర్లతో మాట్లాడుతూ తెలిపాడు.

పల్లెప్రాంతాలలో ఎక్కువ బస్సులను ప్రవేశపెట్టాలన్నదే తమ ముఖ్య ఉద్దేశ్యం అని అయన అన్నాడు.

రాష్ట్ర ఆర్థికంగా చితికిపోవడంవలనే ఏ నగరంలో సిటీబస్సులను ప్రవేశపెట్టక పోవటానికి కారణం అని అయన అన్నాడు.

బస్టాండును పరిశుభ్రంగా ఉంచడానికి సిబ్బందిలో బస్సులు నడవడానికి ప్రత్యేక ప్రయత్నాలు ఆరంభించినట్లు అయన తెలిపాడు. జిల్లా కేంద్రస్థానమైనప్పటికి చిత్తూరులో మంచి బస్‌స్టాండ్ లేదని అయన అంగీకరిస్తూ కార్పొరేషన్‌స్థలం సేకరించగానే అది ఏర్పాటు అవుతుందని ప్రస్తుత స్థలం వివాదంలో ఉందని అన్నారు. అంతరాష్ట్రీ బస్సు నిర్వహణలో సమస్యలున్నప్పటికి సమర్థవంతంగా నడుపుతున్నందుకు తిరుపతి డివిజన్ సిబ్బందిని ప్రశంసించాడు.

తిరుపతి ప్రాంతంలో మండలిక కార్యాలయ ఏర్పాటు చేస్తారా అన్న ప్రశ్నకు లేదని జవాబిస్తూ అన్ని బస్సులు క్రొత్తవి కావటంతో ఉన్న భాగాలనే తనివంత పనిలేదని అన్నాడు. తిరుపతిలో ప్రస్తుతం ఉన్న భాగాలనే అదునీకరణం చేస్తారని అయన తెలిపాడు.

సంహపురి డివిజన్ రీజనల్ మేనేజర్ శ్రీ మల్లన్న కూడా విలేఖరుల సమావేశానికి హాజరయ్యాడు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జికి తెలుగుదేశం గ్రహణం

విజయవాడ, ఆగస్టు 9:

స్థానికంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మునిసిపాలిటీ తనవంతుగా మరో మూడు లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని నిర్ణయించింది. ఇంతకు ముందు మునిసిపాలిటీ పది లక్షలు డిపాజిటు చేసింది. బ్రిడ్జి నిర్మాణానికి రూ. 36 లక్షలు ఖర్చవుతాయని అంచనా వేసి అందులో విజయవాడ మునిసిపాలిటీ రు. 18 లక్షలు యివ్వాలని రైల్వేశాఖ నిర్ణయించింది.

ఈ నిర్ణయం మేరకు మునిసిపాలిటీ ప్రస్తుతం మూడు లక్షల డిపాజిటు చేస్తే మరో ఐదులక్షలు చెల్లించాల్సి వుంటుంది.

ఈ మొత్తానికి సరిపడే నిమెంటు బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా రైల్వే శాఖకు సరఫరా చేయాలని మునిసిపాలిటీ తీర్మానించింది.

రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రు. 18 లక్షలు సమకూర్చాల్సి వుంది. అయితే ఇంతవరకు ప్రభుత్వం చిల్లిగవ్వ కూడా డిపాజిటు చేయలేదు. కేంద్ర ప్రభుత్వమే బ్రిడ్జి నిర్మాణానికి మొత్తం నిధులు సమకూర్చాలని తెలుగు దేశం ప్రభుత్వం గతంలో డిమాండు చేసింది. రాష్ట్ర ప్రభుత్వమే ఆ ఖర్చు భరించాలని కేంద్రం సూచించింది.

స్థానిక మునిసిపాలిటీ తన వాటాగా బ్రిడ్జి నిర్మాణవ్యయంలో మూడొంతులు పైగా చెల్లించినా రాష్ట్ర ప్రభుత్వం మిన్నకుండటంతో నిర్మాణం పని యిప్పటి వరకూ చేపట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా మొత్తాన్ని ఎప్పుడు డిపాజిటు చేస్తే అప్పుడే పని ప్రారంభించాలని రైల్వే శాఖ భావిస్తోంది.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం పట్టుదలల వల్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఆలస్యం పెరుగుతున్నందుకు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. (వి)

## తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు యాత్రిక అలవెన్సు కొనసాగింపు

తిరుపతి, ఆగస్టు 9:

తిరుమల-తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు యాత్రిక పరిహార భత్యం చెల్లింపు కొనసాగించాలని దేవస్థానం మేనేజింగు కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్సు చేసింది. భత్యం నిలిపివేస్తే యాత్రికులకు ఉద్యోగులు అందించే సేవలలో అంతరాయం ఏర్పడుతుందని కమిటీ సమావేశంలో తీర్మానించారు.

భత్యం కొనసాగించాలని నిర్ణయించినందుకు దేవస్థానం ఉద్యోగుల సంఘాల ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ చెంగారెడ్డి, టి.టి.డి. యాజమాన్యానికి, మేనేజింగు కమిటీ సభ్యులకు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరులకు ధన్యవాదాలు తెలిపారు.

## 'సెంట్రల్ అమెరికాలో విదేశీజోక్యంతగదు'

మెక్సికో, ఆగస్టు 9:

సెంట్రల్ అమెరికాలో ఐయటిపారి జోక్యానికి స్వస్తిచెప్పవలసిందిగా వచ్చిన ఏలుపును ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గట్టిగా బలపరిచారు.

మెక్సికో సందర్శిస్తున్న భారతప్రధాని గౌరవార్థం అధ్యక్షుడు శ్రీ మిగ్వెల్ డీలా మద్రిద్ విన్నరాత్రి ఇక్కడ విందు ఇచ్చారు. ఆ సందర్భంలో శ్రీ రాజీవ్ గాంధీ ప్రసంగిస్తూ, ఈ ప్రాంతంలో అంతర్జాతీయ శాంతిని అభ్యర్థించడానికి దారితీసిన పరిస్థితులను భారత్ అర్థం చేసుకొని, దానిని బలపరుస్తుందని చెప్పాడు.

రాజకీయ, సామాజిక, ఆర్థిక మార్పులతో సెంట్రల్ అమెరికా దద్దరిల్లి పోతున్నది. మార్పుకోసం పట్టుస్తున్న ఈ పరిణామం విదేశీ నిర్ణయాలవల్ల రావడం లేదు. మూలవట్టిన వ్యవస్థను బలవంతంగా రుద్దడంవల్ల దీనిని సహించలేని ప్రజల అవసరాలనుండి ఈమార్పు ఉద్భవించింది."అని ఆయన అన్నాడు.

ప్రాక్పశ్చిమ కూటములు ఘర్షణ పడటానికి ఈ ప్రాంతం దోహదకారి కారాదని శ్రీ రాజీవ్ నొక్కి చెప్పాడు.

ఉత్తర-దక్షిణ దేశాలమధ్య సహకారానికి భారత్ మెక్సికోల ఉమ్మడి కృషిని అయన ప్రస్తావిస్తూ, కొత్త అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సంపన్నమైన ఉత్తరదేశాలను దోపడానికిగానీ, దక్షిణాది పేద దేశాలను దోచిపెట్టడానికి గానీ, అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థను పేల్చి చెప్పేయడానికి గానీ ఉద్దేశించనది కాదని శ్రీ రాజీవ్ స్పష్టం చేశాడు.

## ఘన స్వాగతం

ద్వైపాక్షిక వ్యవహారాలపై మూడు రోజులు పర్యటించేందుకు ఇక్కడికి వచ్చిన ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి అధ్యక్షభవనంలో అధ్యక్షుడు శ్రీ మిగ్వెల్ డీలా మద్రిద్ ఘనస్వాగతం పలికారు.

అణుపరాయుధీకరణపై ఆరు దేశాల అధినాయక సభకు హాజరైన అనంతరం శ్రీ రాజీవ్ ఇక్స్‌టాపా నుండి ఇక్కడికి వచ్చారు.

శ్రీ రాజీవ్ వెంట అయన సతీమణి శ్రీమతి సోనియా గాంధీ అయన మంత్రివర్గంలోని ముగ్గురు మంత్రులు ఇతర అధికారులు ఇక్కడికి వచ్చారు.

## రిజర్వేషన్ల వల్ల ప్రతిభకు నష్టం

వరంగల్లు, ఆగస్టు 9.

పెంచిన రిజర్వేషన్ల వల్ల శాస్త్ర, సాంకేతిక రంగాలలో ప్రతిభ పూర్తిగా క్షీణించిపోతున్నదని దేశాభివృద్ధి కుంటుపడిపోతున్నదని ఎలుపురు స్థానిక ప్రముఖులు అభిప్రాయపడ్డారు. నవసంఘర్షణ సమితి వరంగల్లు శాఖ మొగిలయ్యహాలులో ఏర్పాటు చేసిన పౌరుల సభలో ఎలుపురు డాక్టర్లు, లాయర్లు ఇంజనీర్లు లెక్చరర్లు పెంచిన రిజర్వేషన్లకు వ్యతిరేకత తెలిపారు

డా॥ నరసింహారెడ్డి సభకు అధ్యక్షత వహించారు న్యాయవాది చంద్రమౌళీశ్వరరావు, డా॥ శర్మ ఇతర ప్రముఖులు విద్యార్థులు ప్రసంగించారు నేడు ఎమాజంలో కొంత మంది మాత్రమే వెనకబడివున్నారని కాని నేటి రిజర్వేషన్ల విధానం వల్ల మొత్తం దేశమే వెనకబడిపోతున్నదని ఒక ఇంజనీరు అన్నారు ప్రజలందరు తమ ఉద్యమాన్ని బలపరచాలని నవసంఘర్షణ సమితి కన్వీనరు విజ్ఞప్తి చేశారు (కం)

## హైస్కూల్లో సౌకర్యాల కల్పనకు కృషి

పీట్లం, ఆగస్టు 9.

స్థానిక హైస్కూల్లో కనీస వసతులు లేవనే ఆరోపణను స్వయం శ్రీ ఎం. వెంకటరామారెడ్డి ఖండించాడు విద్యార్థుల సంఖ్య పెరిగిందని జిల్లా విద్యాశాఖాధికారికి నివేదించడంలో అయన అదనపు సెక్షన్ ఏర్పాటుకు అంగీకరించారనీ సర్పంచ్ చెప్పాడు అదనపు సెక్షన్ల ఏర్పాటువల్ల తలెత్తిన ఎంటర్ల కొరత సమస్యను జిల్లా అభివృద్ధి అధికారి దృష్టికి తెచ్చామన్నారు. విద్యా కమిటీ సమావేశంలో పర్యటన సమకూర్చడానికి నిశ్చయించామన్నారు [కం]

## మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపాలి

అనంతపురం, ఆగస్టు 9:

మునిసిపాలిటీలకు ప్రత్యేకా

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

ఒరులెయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

## గంటల పంచాంగం

శ్రీక్షయ నామ సం. శ్రావణ మాస శు. పంచమి: ఆదివారం

1986వ సం. ఆగస్టు 10: ఆదివారం శు. పంచమి: రా. 11-34: హస్త: రా 10-08 వర్జ్యం: ఉ.6-35 మొదలు 8-11 వరకు.

1986వ సం. ఆగస్టు 11: సోమవారం శు. షష్ఠి: రా. 10-21. చిత్ర. 1-41 శేషవర్జ్యం ఉ. 6-00. మొదలు. 7-34. వరకు. వర్జ్యం: రా. 3-05 మొదలు 4-36 వరకు.

శ్రీ క్షయనామ సం. శ్రావణ మాస శు. పంచమి: 10-8-1986 ఆదివారం

# ఆంధ్రప్రదేశ్ బంద్

—✶—

గురువారం నాడు రాష్ట్రం మొత్తం మీద రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంద్ జరిగింది. దీనిని ఎక్కువగా విద్యార్థులే నిర్వహించారు వెలువడిన వార్తలని బట్టి ఎక్కడా ఎటువంటి అలజడీ జరగలేదని తెలుస్తోంది. ఇది ఒక హర్షం కలిగించ దగిన విషయం బంద్‌లు జరిగినప్పుడు రాజకీయ స్వార్థులే కాకుండా వ్యక్తిగతమైనవి కూడా చెలరేగటం అపురూపంకాదు. అందులోనూ ప్రస్తుత వ్యవహారం కులాలకి సంబంధించినది. కుల విభేదాలు ఎప్పుడు ఏ స్థాయికి చేరుకుంటాయో చెప్పటం కష్టమే ఇతర దేశాలలో జాతి విభేదాలు ఎటువంటివో భారత దేశంలో కుల విభేదాలు అటువంటివి అనే అభిప్రాయం వ్యక్తం అవుతూ ఉంటుంది. ఆధునిక పారిశ్రామిక సమాజంగా పరిణమించబడే దానిలో కుల వ్యవస్థ స్వరూపమే మారిపోయిందనవచ్చు. ఆధునిక విద్యాభ్యాసం, ఆధునిక ఉద్యోగావకాశాలు అన్ని వర్గాల వారిని ఆకర్షిస్తాయి. భారతదేశంలో అనాదిగా కొనసాగుతూ వస్తున్న ఆచారాలు అందరికీ సమానమైన అవకాశాలు కల్పించటంలేదని మేధావులు అంటూనే ఉంటారు. చోరవ తీసుకునే అలవాటు నేడు బలహీన వర్గాలుగా పరిగణించబడే వాటిలో ఇతర వర్గాలలో కన్నా తక్కువగా ఉంటోందని చెప్పబడుతూ ఉంటుంది. ఇటువంటి వారికి ప్రత్యేకంగా అవకాశాలు కల్పించబడటంతో ఇతరులలో ఆందోళన చెలరేగడంలో వింత లేదు

అగ్రకులాలుగా వర్ణించబడుతున్న వాటికిచెందిన వారు కొందరు రిజర్వేషన్‌ల విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాలు తీసుకువస్తే ఆ వేళాలు చెలరేగటంలో ఆశ్చర్యంలేదు. గుజరాత్‌లో జరిగినదంతా దీనికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆ వేళాలు మితిమీరవచ్చునన్న భయం ఎందరినో పీడిస్తూనే ఉంటోంది. ఇంతదాకా జరిగిన బంద్‌లు ఈ భయానికి పెద్ద ఆధారం లేదని సూచిస్తున్నాయి. విద్యార్థి నాయకులు తమ ఉద్యమం అదుపుతప్పకుండా జాగ్రత్త పడ్డారని భావించవచ్చు. అధికారులు కూడా సంయమనంతోనే వ్యవహరించారు. బంద్‌వలన ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలిగినప్పటికీ ద్వేషాలు చెలరేగలేదన్న అభిప్రాయం అందరికీ కలిగింది. రిజర్వేషన్‌లకి వ్యతిరేకంగా మొదలైన ఉద్యమం వెంటనే ఆగిపోకపోవచ్చు. అది ఎంతకాలం జరిగినాసరే గాంధీగారు బోధించిన అహింసా మార్గానికి దూరంకాదని ఆశించాలి.

గుజరాత్‌లో జరిగినదానికి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న దానికి ఎక్కువ పోలికలు లేవు. మహారాష్ట్రలో, తమిళనాడులో ప్రారంభించిన సత్యసమాజం, ద్రావిడకలగం ఉద్యమాల మధ్య కొన్ని పోలికలు ఉన్నాయి కాని మహారాష్ట్రలో జాతీయోద్యమంలో పెంపొందిన సంప్రదాయాలని మొత్తం మీద గౌరవించే రాజకీయ పక్షమే అధికారంలో కొనసాగుతోంది. తమిళనాడు సంగతి వేరు. అక్కడ అభివృద్ధి చెందిన ద్రావిడ ఉద్యమానికి నేడు వెనుకబడిన తరగతులకి చెందిన వారుగా గుర్తించబడేవారి మద్దతు లభిస్తున్నట్లు రాజకీయ వ్యాఖ్యాతలు చెబుతూ ఉంటారు. తక్కిన కొన్ని విషయాలలో వలె రాజకీయాల విషయంలో కూడా ఆంధ్ర ప్రాంతం వారు తమిళనాడు వారినే అనుకరిస్తున్నారు. దలన చిత్ర వ్యామోహం, కాంగ్రెసు-ఐ విధానాలకి వ్యతిరేకత - వీటి రెండిటితో బాటు వెనుకబడిన తరగతుల మద్దతు సయితం 1983లో, ఆ తరువాత జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయాలకి బాగా తోడ్పడ్డాయని రాజకీయ పరిశీలకులుగా చెలామణి అయ్యేవారు అంటున్నారు

వీరి వ్యాఖ్య సరయినదే అయితే రిజర్వేషనుల విధానం అధికారంలో ఉన్నవారికి మరింత తొడ్పడాలి. అయితే చదువులు ఉద్యోగాలలో అవకాశాల కోసం పోటీ పడే వర్గాలు అన్నిటిలోనూ ఈ విధానం సంతృప్తి కలిగించలేదు. ప్రభుత్వాన్ని ఎవరునడపాలన్న ప్రశ్నకి సమాధానం ఏమిటో బాలట్ పెట్టెల ద్వారా మాత్రమే నిర్ణయించటం సమంజసంగా ఉంటుంది. భారతదేశం అంతటా రిజర్వేషన్‌లు ఏదో ఒక రూపంలో కొనసాగుతున్నాయి. వివిధ రాజకీయ పక్షాలు తమ ప్రయోజనాలని విస్మరించి విధానాలని అనుసరించవని ఉహించవచ్చు.

# ఏజన్సీలో విద్యావ్యవస్థ: వేడిపండు!

మనదేశంలో 5 లక్షల 75 వేల గ్రామాలున్నాయి. గ్రామాలలో అవిద్య తాండవిస్తున్నది. నూటికి 70 శాతం మందికి అక్షరజ్ఞానమే లేదు. ప్రాథమిక విద్య కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నట్లు శ్రీరాజీవ్‌గాంధీనుండి శ్రీ రామారావు వరకూ చెప్పుకుంటారే గానీ నేటికి 69 వేల గ్రామాలలో వీధి బళ్ళు కూడా లేవు. నిరక్షరాస్యత తక్కువగా ఉండటానికి ప్రధాన కారణం మన ప్రభుత్వ పాఠశాలల వైఫల్యం. చాలా గ్రామాలలో పాఠశాలలు లేకపోవడం, ప్రస్తుతం ఉన్న పాఠశాలలలో 5 శాతానికి కూడా భవనాలు లేకపోవడం. చాలా పాఠశాలలలో కూర్చోవడానికి బెంచీలు కానీ, బ్లాకుబోర్డులు కానీ, రాయడానికి చాక్ పీసులు గానీ లేకపోవడం మన దేశంలో విద్యావ్యవస్థ ఎంత హీన స్థితిలో వుందో తెలియజేస్తూంది.

గిరిజనులు తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొంటూ జాతీయ స్రవంతిలో కలిసిపోవాలనీ, వారి అభివృద్ధి కొరకు అటు కేంద్రం నుండి ఇటు రాష్ట్రం వరకూ ఎన్నో చర్యలు తీసుకుంటున్నట్లుగానూ, కోట్ల కొలది డబ్బు బడ్జెట్లలో కేటాయిస్తున్నట్లుగానూ ప్రకటించుకొంటూ ప్రచారం చేస్తున్నాయి. అటు ప్రధాన మంత్రి నుండి ఇటు ముఖ్యమంత్రి వరకూ ఏజన్సీ ప్రాంతాలలో పర్యటించి గిరిజన వేష ధారణలు చేస్తూ గిరిజననృత్యాల్లో పాల్గొంటూ, గిరిజన సహపంక్తి భోజన కార్యక్రమాలు సాగిస్తూ తమ ప్రభుత్వాలు హరిజన గిరిజనోద్ధరణకే అంకితమయ్యామని ప్రకటించుకొంటున్నారు. కానీ, వాస్తవ మేమిటి? వేడిపండు సామెత గుర్తుకు వస్తుంది.

గిరిజనులలో అక్షరాస్యత కేవలం 10శాతం మాత్రమే. గిరిజనులు అధిక శాతం నివశించే మధ్య ప్రదేశ్ మొదలుకొని మన రాష్ట్రం వరకూ ఇదే పరిస్థితి. మారుమూల గిరిజన గ్రామాలు అత్యధిక శాతం విద్యా వసతికి నోచుకోక పోవడం నేటికీ మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఒకవేళ అంకురంగా ఎక్కడైనా వున్నప్పటికీ, ఒక్క టీచరుతోనే నామ మాత్రంగా నడుస్తుంటాయి. రాష్ట్రప్రభుత్వం తన ప్రచారంద్వారా ఏజన్సీలో విద్యా విధానాన్ని ఎంత గొప్పగా చిత్రీకరిస్తూవుందో తూర్పు గోదావరి జిల్లా రంప చోడవరం. అడ్డతీగల ఏజన్సీ ప్రాంతంలోని విద్యావసతుల వైఫల్యాలను పరిశీలిస్తే అర్థం అవుతుంది.

అనేక ప్రాంతాలలో నిర్మాణం తలపెట్టి దశాబ్దాలు కావస్తున్నా పూర్తి కాని పాఠశాల భవనాలు. వసతి గృహాలు. ఆశ్రమపాఠశాలలు ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడచూసినా కోళ్లగుంటగా కన్పిస్తున్నాయి. రంపచోడవరం సమితిలో 30 ప్రాథమిక పాఠశాలలు వున్నట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతుండగా, ప్రస్తుతం 11 పాఠశాలలకు మాత్రమే నామమాత్రపు భవనాలు వున్నాయి. మిగిలిన 19 పాఠశాలలకు నిర్మాణాలు ఆరంభించి సంవత్సరాలు కావస్తున్నప్పటికీ పునాదులు కూడా పైకి లేవలేదు. ప్రస్తుతం వీటిని రేపో మాపో కూలిపోవడానికి సిద్ధంగా వుండి శిథిలాలయాలుగా దర్శనమిచ్చే పూరి పాకల్లో నిర్వహిస్తున్నట్లు అనేక గ్రామాల గిరిజనులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మారేడుమిల్లి సమితిలో 60 ప్రాథమిక పాఠశాలలు వుండగా వాటిలో 13 పాఠశాలలకు మాత్రమే పక్కా భవనాలు వున్నాయి. మిగిలిన వాటిలో 21 పాఠశాలలకు భవన నిర్మాణం తలపెట్టినట్లు అధికారులు ప్రకటించి సంవత్సరాలు గడచినా ఇప్పటికి నిర్మాణ పునాది రాళ్ళ దగ్గరే వుంది. కొండమొదలు, పాముగండి, పెద్దూరు, దొనలంక, పుల్లంగి గ్రామాలలో పాఠశాలల పరిస్థితి ఇదే. మారేడుమిల్లి సమితిలోనే వున్న గెడ్డాడ గ్రామంలో 4 సంవత్సరాల క్రితం అప్పటి గిరిజన సంక్షేమశాఖ మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన గిరిజన బాలుర వసతి గృహ నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదు. అందువలన తాము దాలీచాలని పూరి పాకలలోనే చదువుకుంటూ అక్కడే నివసిస్తున్నట్లుగా పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థులు అంటున్నారు. అడ్డతీగల సమితిలోకూడా ఇదే పరిస్థితి నెలకొని వుంది. 72 ప్రాథమిక పాఠశాలల్లో 40 పాఠశాలలకు భవనాలున్నట్లు రికార్డులు తెలియ జేస్తున్నప్పటికీ పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా వుంది. జాతీయ ఉపాధి పథకం క్రింద, నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాల క్రింద 21 పాఠశాలలకు భవన నిర్మాణం చేపట్టినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లు వుంది. అడ్డతీగల సమితికి చెందిన గంగవరం, పై. రామవరం, జడ్డంగి, ఎల్లవరం గ్రామాలలోని ఉన్నత పాఠశాలలు వైతం అనేక సమస్యలకు నిలయమై యున్నాయి. యల్లవరం జిల్లాపరిషత్ వున్నత పాఠశాలకు స్వంత భవనం లేకపోవడమేగాక దీనిని సమితి పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు వెల్లడించారు.

అడ్డతీగలలో ఉన్నత పాఠశాల ప్రారంభించి 22 సంవత్సరాలు దాటినా, ఇప్పటికీ సరైన లేబరేటరీ, గ్రంథాలయం, ఆటల సదుపాయాలు లేవని పలికంగా విద్యార్థులు చాలా నష్టపోతున్నారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరత వలన కూడా అనేక పాఠశాలలు మూతబడి వున్నట్లు పరిశీలనలో వెల్లడైంది. అనేక గ్రామాలకు చెందిన గిరిజనులు పాఠశాలలో ఉపాధ్యాయులు వుండటం లేదని గిరిజనాభివృద్ధిసంస్థకు ఫిర్యాదు చేస్తున్నారు. రాజవొమ్మంగి సమితిలోని గింజర్తి, చీడిపాలెం, ఓకర్తి, గ్రామాలలో రెండేళ్లుగా పాఠశాల భవనాలు పూర్తిగాక, ఏ క్షణంలోనైనా కూలిపోయే పాకల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. జాతీయ ఉపాధి పథకంక్రింద నెల్లిమట్ల, వనకరాయి ఉర్లాంకపాడు గ్రామాల్లో 60 వేల రూపాయల వ్యయంతో చేపట్టిన భవనాలు కూడా అధికారుల నిర్లక్ష్యం వలన పూర్తికావడం లేదని ఆయా గ్రామాలవారు ఆరోపిస్తున్నారు. ఇహ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల నిర్వహణ పరిశీలిస్తే అవి ఆశ్రమ పాఠశాలలు మాదిరిగా వుండవు. తుఫానుకుగురైన పాకల్లా వుంటాయి. జిల్లాలోని 4గిరిజన సమితులైన రంపచోడవరం, మారేడుమిల్లి, అడ్డతీగల, రాజవొమ్మంగి మరియు కంటవరం సమితిలోను మొత్తం 66 ఆశ్రమ పాఠశాలలు. 21 గిరిజన వసతిగృహాలు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు తెలియజేస్తున్నాయి. వీటిలో సగానికి పైగా భవనాలు లేవు గారికి లేచి పోయే పాకల్లో ఆశ్రమ పాఠశాలలు పని చేస్తున్నాయి, గిరిజన వసతిగృహాలలో విద్యార్థులకు సరిక్షుత్రమైన వాతావరణం లేదు. పౌష్టికాహారం, పుస్తకాలు తలనూనె. పుస్తకాలు లాంటివి అందటం లేదు.

ఏజెన్సీలో విద్యాకేంద్రంగావున్న రంపచోడవరం జూనియర్ కళాశాల కోసం నిర్మించిన భవనాలు 5 సంవత్సరాలు కూడా పూర్తికాకుండానే శిథిలమైపోయాయి. 'మేము క్రింద కూర్చుని చదువు 'కొనడానికి' నీ గ్గ వచ్చుతున్నాం' అని కళాశాల విద్యార్థులు తెలియజేశారు.

ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పడివున్న ఈ పరిస్థితుల వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతినడమేకాక గిరిజనులకు విద్యార్జన పట్ల ఆసక్తి పూర్తిగా నశించే ప్రమాదం ఏర్పడింది. గిరిజనాభివృద్ధి పథకం క్రింద అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, అవేవీ మాకు చేరడం లేదంటూ గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణం తగిన చర్యలు తీసుకుని గిరిజనులకు విద్యా సౌకర్యాలు మెరుగు పరచవలసివుంది.

— మర్రా బెన్నీ

## హెచ్చరికే విమర్శనా?

అర్యా. 17వ తారీఖు ప్రచురించబడిన ఆయుర్వేద శిరోమణి శ్రీ రాజరాజేశ్వర శర్మగారి "ఐయట లేరిన శ్రీ సంపర్కం తగదు" అన్న లేఖకు 25 జారైన శ్రీ పాద శ్రీనివాస్‌గారి విమర్శన లేఖకు ఇమడంతైనా సంబంధము లేదు. శర్మగారు శాస్త్రవిశ్వాస విశారదుడు శ్రీ ముఖర్జీ వార్యులుగారి సిద్ధాంతాన్నే చెప్పారుగాని, ఆయన స్వతహాగా ఏమీ చెప్పలేదుకదా!

ఆయుర్వేద వైద్యముద్వారా శర్మగారు ప్రజలను మోసం చేస్తున్నారు అన్నారు. ఇప్పుడయితే ఇంగ్లీషు వైద్యము(అల్లోపతి)ఉందిగాని ఎప్పుడో పూర్వం ఇటువంటివి లేవుకదా అప్పుడు ఆయుర్వేదం ద్వారా జబ్బులను నయం చేసుకోలేదా? పోనీ ఆయుర్వేద వైద్యమే మోసమైతే మరి మన గవర్నమెంటువారు ఆయుర్వేద వైద్యకళాశాలలను ఎందుకు స్థాపించినట్లు? శిక్షణ ఎందుకిస్తున్నట్లు?

ఇకపోతే ఈయన బ్రాహ్మణవంశీయుడని ఈయన చెప్పిందల్లా అందరూ నమ్మాలా? అని వ్రాసినారు. బ్రాహ్మణులంటే ఇక్కడ కుల ప్రసక్తి తీసుకు వచ్చినందులకు చాలా విచారించుచున్నాను శర్మగారు వ్రాసిన వ్యాసాలను ఇకపై ప్రజలు చదవవద్దని హెచ్చరించడం బాగాలేదు. శర్మగారు వ్రాసిన లేఖకు, కులానికి, ప్రజలకు హెచ్చరించడానికి. టెస్ట్ ట్యూబ్ బేబీ గురించి వ్రాయడానికి ఏ మాత్రం సంబంధంలేదు.

తాడికొండ అనంత సత్యప్రసాద్, పెదకాపులయంపేట, పోలవరం.

## దైన్యస్థితిలో జాతీయ పతాకం

అర్యా. భారత జాతీయ చిహ్నాలు రెండింటిలో ఒకటైన జాతీయ పతాకాన్ని గౌరవించడం ప్రతిపౌరుని విధ్యుక్త ధర్మం. అయితే జిల్లా ఉన్నతాధికారులే ఈ విషయంపట్ల నిర్లక్ష్యం. నిర్లిప్తత ప్రదర్శించడం కడుశోచనీయం. గుర్జరీయం, రంగారెడ్డిజిల్లా విద్యాశాఖాధికారి (డి.ఇ.ఓ.) కార్యాలయం మీద చిరిగిపోయిన జాతీయ పతాకాన్ని అనుదినం ఎగురవేస్తున్నారు.

డి.ఇ.ఓ. గారు తక్షణమే గమనంలోనికి తీసికొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసికొనాలని అభ్యర్థిస్తున్నాను.

ఎన్.చక్రపాణి, కేరాఫ్/రింగమయ్య మెడికల్ జనరల్ స్టోర్స్, కల్వకుర్తి-509324.

## చలపతి-గణపతి — కళాభి




లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు

## ఇదేనా అందుబాటు పాలన?

అర్యా. మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రజలకు ప్రభుత్వానికి దగ్గర సంబంధాలు ఉండాలని పంచాయతీ సమితులను రద్దుచేసి 1104మండలాలను ఏర్పాటు చేశాడు కాని మా బిక్కవోలు మండలం మాత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనకు విరుద్ధంగా ఉంది. విద్యార్థులకు రాబడి ధృవపత్రాలు కాలేజీలో ఇంగ్లీషు ముద్రణ అయితేనే తీసుకుంటున్నారు కాని ఎమ్.ఆర్.ఓ. తెలుగు ముద్రణ వాటిపైనే సంతకం చేస్తానంటున్నారు. అంతేకాక ఉదయం వెళ్ళిన విద్యార్థులను సాయంత్రంవరకూ అక్కడనే ఉంచుతున్నారు

ఉమా మహేశ్వర్, కొంకుదురు, బిక్కవోలు మండలం. (తూ॥గో॥)

## పోస్టుబాక్స్‌ల కొరకు

అర్యా! విజయవాడ-15, అజితసింగ్ నగర్ మొదటి బస్‌స్టాప్‌లో ఒక పోస్టు బాక్స్ ఉన్నది. దానికి అడుగు భాగము త్రుప్పుపట్టి ఊడిపోయినది. అందువలన ఈ యొక్క బాక్స్‌లో వేసిన ఉత్తరాలు వెళ్ళవలసిన వూళ్లు వెళ్ళక ఈ ఊళ్లోనే ఎవరి చేతిలో పడుతున్నాయో తెలియటం లేదు. ఈ బాక్స్‌లోనేకాక అజితసింగ్‌నగర్ పబ్ పోస్టాఫీసుకు ఉన్న బాక్స్‌లో వేద్దామంటే దానికి కూడా తాళము బొప్పుకు మాత్రమే వేసివుంటాది. కాని ఆబాక్స్‌కు ఉన్న గెడకు కాదు. పోనీ దగ్గరలో ఉన్న వేరే బాక్సుల్లో వేద్దామంటే ఏటుపోయినా 7 కి.మీ. దూరములో ఉన్నవి. కనుక ప్రజలు ఉత్తరాలు పోస్టు చేయడానికి చాలాఇబ్బంది పడుతున్నారు ఈయొక్క పోస్టుబాక్సులు బ్రిటిష్ వారి హయాంనుండి ఇప్పటి వరకు త్రుప్పు పట్టినా. పాడయి పోయినా అట్లానే ఉన్నట్లున్నాయి, కాని ఇప్పటివరకు రంగు వేయటంగాని వాటి స్థానే క్రొత్త బాక్సులు పెట్టినట్లు లేదు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు పిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకున్నట్లులేదు.

క్రిష్ణకిషోర్, బ్లాకు 105, అజితసింగ్ నగర్. విజయవాడ.

## తెలుగు లెక్చరర్‌లులేని కాలేజీ

అర్యా. మా అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తెలుగులెక్చరర్‌లు లేక విద్యార్థులు చాల బాధపడుచున్నారు.

ఎస్.ఎమ్. హిదయతుల్లా, ఇంటర్ ద్వితీయసంవత్సరం, అవనిగడ్డ-521121.

# ఉత్తరకాండ

—యమిశేల పద్మనాభశాస్త్రి

### 22వ సర్గ

తతస్సంరక్తనయనః క్రుద్ధో వైవస్వతః ప్రభుః
కాలదండ మమోఘంతు తోలయామాస పాణినా 32

అలా అని క్రోధోద్రిక్తుడై యమధర్మరాజు మోఘమైన కాలదండం గిర్రున తిప్పాడు.

యస్య పార్శ్వే మునిహితాః కాలపాశాః ప్రతిష్ఠితాః
పావకాశని సంకాశో ముద్గరో మూర్తిమాన్‌స్థితః 33

దర్శనా దేవయః ప్రాణాన్ ప్రాణినాం పకర్షతి
కింపున స్స్వప్నశ్య మానస్య పాత్య మానస్యవా పునః 34

సత్వాలా పరివాదస్తు నిర్దహన్నివ రాక్షసం
తేన స్పృష్టో బలవతా మహా ప్రహరణోఽన్పురతి 35

ప్రక్కనే ఆ దండానికి కాలపాశాలు దిట్టంగా కట్టిఉన్నాయి. ముద్గరం (ఇనపగునపం) అగ్నికి, వజ్రాలకి సాటియైనది మూర్తీభవించి ఉన్నది ఆ కాలదండం సామాన్యమైనదా? దృష్టిపాతమయిందో ప్రాణాలను తీసిందే. ఇరతగిలినా, పడినా పేరే చెప్పాలా? మంటలు చిమ్ముతూ వెళ్ళి ఆ రాక్షసుణ్ణి దహిస్తూ నన్నట్టు ఉన్నాది. అలాటి దండమును గిరగిరతిప్పి బలంగా విసరడానికి యముడు ఉద్యుక్తుడయాడు.

(సశేషం)



(గత సంచిక తరువాయి)

71 "అల్లీ! ఏమిటా మాటలు అర్థంపర్థంలేకుండా? బాగున్నది మెచ్చుకోవటం తప్పా?" అన్నాడు పెరుగువేసుకుంటూ.

"ఎందుకు మెచ్చుకోకూడదు, బాగా మెచ్చుకోండి. ఎవడుకాదన్నారిప్పుడు", నిజానికాలోచిస్తే లలిత కూరలో వుప్పువేశాక, మళ్ళీ పై దేహ కూడా వెయ్యటంతో కూర కషాయం అయిన మాట వాస్తవమే.

కానీ భర్త కూరబాగుండలేదు అనంటే ఏమనేదో, సత్య కూరను పొగడటం మాత్రం లలిత అడమనను భరించలేకపోయింది.

ఆమె మిగిలిన పనులు ముగించుకు వచ్చేసరికి క్రిష్ణ కొడుకుని మీదపేసుకుని ఏవేవో కబుర్లు చెపుతున్నాడు ముద్దాడుతూ.

"మళ్ళీ వాడ్ని లేపారెందుకు. లేదాడంటే ఓ పట్టాన పడుకోడు ఈ రోజంతా ఒకటే ఏడుపు. అంత వాడిమీద ప్రేమ వున్నవారయితే ఇంటికి ముందుగానే రాకూడదు, తీరికగా ముద్దాడవచ్చు" అంది చిరాగ్గా,

కొడుకుతో ఆడుకుంటున్న పరవశంలో పట్టించుకోలేదతను భార్య మాటలను కానీ, మరి కానేపటికి వాడు ఏడవటంచూసి-

"అప్పుడే ఏడుపు మొదలుపెట్టాడు. తీసుకుని పడుకోపెట్టు" అన్నాడు భార్యకిచ్చి.

"అయ్యిందా మీ ముచ్చట. మళ్ళీ నా ముఖానపడేశాడు" అంది విసుక్కుంటూనే లేచి పిల్ల వాడ్ని వుయ్యాలలోపేసి వూపుతూ.

"నీకీ మధ్య విసుగు బాగా ఎక్కువయిందోయి. ఒకడికే ఇలా చిరాకు పడిపోతున్నావు మరో ఇద్దరుపుడితే అన్నాడు భార్య చీర చెంగుపట్టుకుని లాగుతూ.

"దానికి కారణం మీరే" అంది,

"నేనా? అన్నాడు.

"అవును మీరే. ఆఫీసు వదలగానే ఇంటికి రాకూడదా? అయినా రోజూ వాళ్ళింటికి వెళ్ళితీరవలసిందేనా?" అంది ముఖం గంటుపెట్టుకుని

"ఎవరింటికి?"

"అదే. ఆ సత్య ఇంటికి. దాన్ని చూస్తేకానీ మీకు వుండలేదా?"

"అదికాదు లలితా. పాపం సత్యగురించి వాళ్ళమ్మకి బెంగ అందుకే నన్ను చూస్తుండమంది. కొన్నాళ్ళయితే తనకే అలవాటయిపోతుంది. అయినా అదేమన్నా పరాయివనిషా నీకుమాత్రం పిన్నికూతురుకాదూ?" అన్నాడు.

"అయితేమాత్రం అంత రోజూ వెళ్ళితీరాలా?"

"వెళ్ళినాటికి ఇప్పటికి వీలో చాలా మార్పువచ్చింది. ఎందుకు నీకు సత్యమీద అర్థంలేని కోపం. తన విన్నేనువన్నా అందా? మన్వీ కేడా ఎందుకు చూపిస్తున్నావో నాకు తెలియటంలేదు. ఇదేకేదా అరోజుల్లో మా జయక్క చూపించి వుంటే, నువ్వు ఏమయివుండేదానివో ఓసారి గుర్తుతెచ్చుకో. బాబు పుట్టినరోజునాడు కూడా మూర్ఖంగా ప్రవర్తించి నాకు చాలా కోపంతెప్పించావు. ఇంకెప్పుడు ఇలా ప్రవర్తించకు తెల్సిందా?" అన్నాడు.

"మీరుకూడా అలాగేవుండండి మరి."

"అంటే?"

"రోజూ మీరు క్రమం తప్పకుండా సత్య ఇంటికి వెళ్ళనక్కర్లేదు అని చెపుతున్నాను."

"అమాట చెప్పటాన్కి నువ్వెవరు? నాఇష్టం, అయినా వెడితే నీకునష్టమా?"

"వెళ్ళకపోతే మీకు నష్టమా?" అంది వాడిగాచూస్తూ.

"నీతో మాట్లాడటం నా బుద్ధితక్కువ" అన్నాడు కోపంగా.

రెండు కుటుంబాలు ఒకేలా వుండాలన్నది రామక్రిష్ణ శాస్త్రయం అయితే అతన్ని ఇంటినుంచి ఎంత త్వరగా దూరంచెయ్యాలన్నదే లలిత శాస్త్రయం.

సత్య ఒకటి రెండుసార్లు వచ్చినా ముభావంగా తప్ప మనసువిప్పి మాట్లాడలేకపోయింది లలిత.

(ఇంకా వుంది)

# దినఫలం

10-8-1986 ఆదివారం శక సం. 1908 - శ్రావణం 19

మేషం — ఒకటి రెండు విధాల మేలైన దినం. మీరు గావించనున్న మాతన యత్నం సఫలం కానున్నది. అదికూడా వత్రికా వ్యాపంగమే. కొందరకు వ్యాపార సంబంధం.

వృషభం — 'ఏమేమో వివరిస్తారా' అని అనుకోరాదు, ఇదంతా రాశి ఫలాన్ని గూర్చే, గమనించి మెలిగితే మేలు జరుగుతుంది. కొందరకు ప్రయాణలాభమున్నది, సాగించండి.

మిథునం — ఒకానొక వ్యవహారం మధ్యవర్తుల వలన సానుకూలం కానున్నది. అందుకు తగిన ఓర్పు అవసరం, వృత్తియందు ప్రగతి స్వల్పాదాయం, వస్తు నేకరణకు అవకాశం.

కర్కాటకం — సూతనంగా వృత్తి చేపట్ట నున్నారు. అది ఫలదాయకం అనుకూల దాయకం. అదాయదాయకం. సులభంగా తలంచిన సాంఘికమో, రాజకీయ వ్యవహారమో సానుకూలం

సింహం — విశ్రాంతి తీసికొందామన్నా కుదరదు. అనుకోకుండా ఎవరెవరో యింటికి రాగలరు. ఎవరు వచ్చినా వరవాలేదు, యిబ్బంది లేదు, స్త్రోత్ర పాఠములను మాత్రం రానివ్వరాదు.

కన్య — ఒకటి రెండు విధాల మేలున్నది. వృత్తియందు వికాసమున్నది. స్వలాభం కొరకు కాలం వ్యయించక, సాటి వారికి సహాయం చేయటం అలవాటు చేసికోండి.

తుల — వృత్తియందు లాభమున్నది. మీకు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఆప్త మిత్రులు దావునకు రానున్నారు.

వృశ్చికం — ఏ విధంగా మేలు కాదు. గ్రహానుకూలతలేని దినం వృత్తియందు అనానుకూలత, యిచ్చిన డబ్బు అందక పోవటం గమనించదగిన అంశాలు.

ధనుస్సు — రాశికి అధిక వ్యయ భావం సూచింపబడుతున్నది. రావలసిన డబ్బు అందక పోవటం. చికాకు, అందుకలోడు లేనిపోని గొడవలు రావచ్చు.

మకరం — అలా యిలా తిరిగే సమయంలో జాగ్రత్త, కొందరకు 'రోడ్డు' లేక జంతు ప్రమాదం సూచితం, జాగ్రత్త. దినమంతా చాలా మందికి శ్రమ దాయకం.

కుంభం — వ్యాపార సంబంధంగా ఏదో యిబ్బంది కలుగుతుంది వస్తువులు సేకరించుకొనుటలో ఏదో మోసం జరుగ వచ్చు గమనించేది. మిత్రులతో మనస్తాపం కొందరకు. చెప్పదగిన దినం.

మీనం — ఏనాడో అందవలసిన సొమ్ము అందుతుంది. బాల వరకు అవసరాలు తీరుతాయి. 'స్పెక్యులేషన్' ఫలిస్తుంది. రాజకీయంగా ఏ మాత్రం అనుకూలం గాదు. ప్రయాణం లాభదాయకంగాను

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

# స్కాలర్‌షిప్‌మొత్తం తగ్గించడమేనా బి. సి. లపై ప్రేమ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9:

దేశానికి అస్పృశ్యత లేకుండానే స్వాతంత్ర్యము వచ్చిందని చెప్పేవాడు పిచ్చివాడు మాత్రమేనని పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు నేడు పేర్కొన్నాడు.

ముఖ్యమంత్రిగా వున్న ఒక మహానుభావుడు ఈ మాట అన్నారని ముఖ్యమంత్రి శ్రీ రామారావును పేరు పెట్టకుండా విమర్శిస్తూ అప్పటికి అయ నిపుట్టారో లేక వివిమాలలో ఉన్నారో తనకు తెలియదని అయన అన్నాడు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా జాతీయ సమైక్యత, మతసామరస్యంఅనే అంశంపై ఏర్పాటుచేసిన సదస్సుకు అధ్యక్షత వహిస్తూ రక్తం చిందింపకుండా గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్యాన్ని సంపాదించిన వంగతివికూడా విస్మరిస్తే ఎట్లా అని అయన ప్రశ్నించాడు.

గాంధీ, నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్ వంటి ఎందరో మహానాయకుల త్యాగం నేరానిరతి వల్లనే మనం స్వాతంత్ర్యాన్ని సంపాదించామని అయన చెప్పాడు. ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితులు దృష్ట్యా మతసామరస్యాన్ని కాపాడుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని శ్రీ వెంగళరావు చెప్పాడు.

కొంతమంది ప్రాంతీయస్థాయి నాయకులు ఎంత విద్రవిగినా కాంగ్రెస్‌సంస్థకు ఈ దేశంలో ప్రత్యామ్నాయం లేదని, దేశాన్ని పాలించే శక్తి కాంగ్రెస్‌కుతప్ప మరేపార్టీకి లేదని అయన అన్నాడు.

ప్రత్యామ్నాయం లేదనే సంగతిని ఇతర పార్టీనాయకులైన శ్రీసంహాద్రిపాడ్ వంటి వాడు గుర్తించారని అన్నాడు.

హైడ్రోజన్ బాంబుకన్నా, అటం బాంబుకన్నా ప్రమాదకరమైన జనాభా పెరుగుదల సమస్య దేశాన్ని పట్టి పీడిస్తున్నదని దీనిని అరికట్టేందుకు తర్వాలి తీసుకోవాలని అయన చెప్పారు.

## ప్రాంతీయ పార్టీలకు విదేశీ శక్తుల మద్దతు

పంజాబ్, కాశ్మీర్, అస్సాం, ఆంధ్రప్రదేశ్‌లలో ఉన్న ప్రాంతీయ పార్టీలు దేశసమగ్రతకు భంగకరంగా తయారయ్యాయని ఈ పార్టీలకు విదేశీశక్తుల మద్దతు లభిస్తున్నదని పదస్సును ప్రారంభించిన ఎ.ఐ.సి.సి.ఐ ప్రధానకార్యదర్శి శ్రీ టి. అంజయ్య విమర్శించాడు.

ప్రాంతీయ పార్టీలకు మాతోన్మాద శక్తులను నిర్మూలించే వరకు కాంగ్రెస్ విశ్రమించే ప్రసక్తిలేదని అయన చెప్పాడు.

ఆంధ్రప్రదేశ్ ఒక నాటకంగా తయారైందని యువతలో బి. సి. ఎస్. సి. అనే విభేదాలను శ్రీ ఎన్. టి. రామారావు సృష్టించారని అయన విమర్శించాడు. బి. సిలకు 44 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన ప్రకటన వారి పట్ల పెద్ద మోసమని అదాయం పరిమితి 12 వేలు విధించడంవల్ల ప్రయోజనం పొందే వారి సంఖ్య 4 శాతానికి తగ్గుతుందని అయన అన్నాడు.

కాంగ్రెస్ హయాంలో బి.సి.లకు 25 శాతం రిజర్వేషన్లు చేస్తే 14 శాతం మాత్రమే అమలు జరిగాయని అప్పుడు అదాయం పరిమితి లేనేలేదని అయన అన్నాడు.

అగ్రకులాల్లో ఉన్న 40 శాతం మందిని బి. సిలలో చేర్చారని, మొత్తం వ్యవహారంలో తమకు నష్టం జరుగుతున్నదని అగ్రకులాలవారు భావిస్తుండగా అందరికంటే ఎక్కువ నష్టం బి.సి.లకు జరిగిందని అయన అన్నాడు.

తాను అధికారంలో వున్నప్పుడు బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్పును 285 రు. చెందిన క్విట్ ఇండియా స్వాతంత్ర్య లకు పెంచితే శ్రీ రామారావు వచ్చి 200 రూపాయలకు తగ్గించారని ఇప్పుడు రిజర్వేషన్ పెంచుతున్నామని చెప్పటము శేదలము ఒక కల మోసమని అన్నాడు. స్టూడియో నాలుగు గోడల మధ్యన ప్రతికిన శ్రీ రామారావుకు కాంగ్రెస్ వారిని లబ్బాలు. తుక్కలు అని తిట్టే అర్హత ఎక్కడిదని ప్రశ్నించాడు.

తుక్కలు ధర్మరాజు వెంట స్వర్గానికి వెళ్ళాయని, ఈయన నరకానికి వెళతాడని శ్రీ అంజయ్య దుయ్యబట్టాడు.

కాంగ్రెస్ (ఐ) సీనియర్ నాయకుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ ఆనాటి స్వాతంత్ర్య పుద్యమం దేశానికి కాక ప్రపంచంలో ఏడు దేశాలకు ప్రత్యేకించి ఆఫ్రికా దేశాలకు స్వాతంత్ర్యము రావడానికి దోహదం చేసిందని అన్నాడు.

అన్ని వర్గాల ప్రజలమధ్య సుహృద్భావం, ఐక్యత దేశానికి బలం చేకూడుస్తాయని అన్నారు. ఇందుకోసం వని చేయడానికి కాంగ్రెసుబలహీనం కాకుండా ఉండాలని అప్పుడే మతోన్మాదులు, ప్రాంతీయ పార్టీల అటలు కట్టించవచ్చునని చెప్పారు.

ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టితో సహా, రాష్ట్రానికి చెందిన క్విట్ ఇండియా స్వాతంత్ర్య యోధులైన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ ఎం. ఎస్. రాజలింగం, శ్రీ సి. దాస్, శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మి, శ్రీ సూతి రాధాకృష్ణ, శ్రీ పొదన్న గుప్తాలను శ్రీ వెంగళరావు శాలువలు కప్పి సన్మానించారు.

క్విట్ ఇండియా దినోత్సవ సందర్భంగా శనివారం గాంధీ భవన్‌లో స్వాతంత్ర్యయోధులు మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి, శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మి శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ సి. దాస్, శ్రీ ఎం. ఎస్. రాజలింగం ప్రభృతులను పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు సన్మానించినప్పటి చిత్రం.

## పాతాళంలో నల్ల బంగారం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

గుజరాత్‌లోని మెహసానా ప్రాంతంలో 800 మీటర్ల లోతున అడుగేస్తే మూడువందల కోట్ల బొగ్గు నిక్షేపాలు వున్నాయని అంబటా.

అంతలోతున పాతాళంలో విశిష్టమైన ఈ నల్ల బంగారాన్ని వెలికితీయడానికి బొగ్గుగనులలో వినియోగించే మామూలువద్ధతులు ఎందుకూ కొరగావు.

అయితే ఈనిక్షేపాలను వినియోగంలోకి తీసుకొని రావటానికి ప్రభుత్వ యాజమాన్యానగల సూనె, సహజవాయు సంస్థ ముందుకు వచ్చింది.

పాతాళగలోని బొగ్గును బొగ్గుగా వెలికి తీయడం ఎలాగూ సాధ్యంకాదు కాబట్టి దానిని పాతాళంలోనే గాస్‌గా మార్చి అ గాస్‌ను గొట్టాల ద్వారా పైకి తీసుకొనివచ్చి వాణిజ్య పరంగా వినియోగంలో పెట్టడానికి సహజవాయు సంస్థ సంకల్పించింది.

ఇందు నిమిత్తం ఈ పాతాళ బొగ్గు లక్షణాలనుతెలుసుకొనేందుకు సహజవాయు సంస్థమెహసానా పమీపాన ప్రస్తుతంఒక గొట్టపు బావిని త్రవ్వుతున్నది.

## సి.పి.ఎం, మజ్లిస్ మాత్రం హాజరు

హైదరాబాదు, ఆగస్టు 9:

చక్కెర ఫాక్టరీల యాజమాన్యాన్ని రైతులకు అప్పగించే సమస్య గురించి ప్రతిపక్ష నాయకుల సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు యిపాళ ఉదయం తమ నివాసంలో ఏర్పాటు చేశారు. సి. పి. ఎం. నాయకుడు శ్రీ ఎన్. రాఘవరెడ్డి, మజ్లిస్ నాయకుడు శ్రీ మజ్రూముద్దీన్ మాత్రం సమావేశానికి హాజరయ్యారు.

## కామన్ సివిల్‌కోడ్: జెత్తి పిలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 9:

జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు, ఆ మార్గంలో ఎదురవుతున్న అవరోధాలను అధిగమించేందుకు దేశంలోని అన్ని మతాల వారికి ఒక సివిల్ కోడ్‌ను ప్రవేశపెట్టాలని మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి నేడిక్కడ కోరారు.

సమత, శాంతి, ప్రగతి అనే మూలసూత్రాలను అచ్చితంగా జరిపినప్పుడే జాతీయ సమైక్యత సాధ్యమని క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా జాతీయ సమైక్యత మత సామరస్యం అంశంపై రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) ఏర్పాటుచేసిన సదస్సులో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ ఆయన చెప్పాడు.

మతం, భావవేడతో ప్రజలు పరస్పరం కలహించుకోగూడదని, దారిద్ర్యరేఖకు దిగువనఉన్న వారినందరినీ, సమున్నతంగా తీసుకుపోవడానికి కృషి జరగాలని ఆయన చెప్పాడు. జాతీయ సమైక్యత గురించి బాలా ఎక్కువగా మాట్లాడడం జరుగుతున్నదని, మాటలకు చేతలకు పొంతన ప్రత్యక్ష సంబంధం ఉండడం ఎంతైనా అవసరమని అన్నాడు.

కేంద్ర మాజీమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి మహారాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ కోన ప్రభాకరరావు, ఒరిస్సా మాజీ గవర్నర్ శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ తదితరులు కూడా ప్రసంగించారు.

## ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు నాస్తి

నందికొట్కూరు, ఆగస్టు 9:

జూపాడు బంగ్లా మండలం ప్రాథమిక ఆరోగ్యానికి సొంత భవనంలేక చిన్న అద్దెయింటిలో నడుపుతున్నారు. ఆరోగ్య కేంద్రంలో డాక్టరమ్మ లేదు. బాత్‌రూమ్ లేదు. సరిపోను మందులు కూడా సరఫరా కావడంలేదు. మంచినీటి వసతిలేదు, ఈ లోటు పాట్లు సవరించాలని స్థానికులు కోరుతున్నారు.

## 8 ఏళ్ళ బాలిక మానభంగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9:

మహబూబ్‌నగర్ జిల్లా కొత్తపేట గ్రామంలో 8 ఏళ్ళ బాలికను మానభంగం చేసిన నేరానికి సయీద్ పాషా (85) అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

ఈ బాలిక తల్లి గురువారం మధ్యాహ్నం తన కుమార్తెను, ఏడాది మనుమడిని ఇంట్లో వుంచి, కిరాణా దుకాణానికి వెళ్ళినట్లు పోలీసుల సమాచారం వల్ల తెలిసింది. ఆమె ఇంటికి తిరిగివచ్చేప్పటికి ఇంట్లో నుంచి కేకలు వినబడడంతో ఆమె తలుపులు తెరవగా, ఆ బాలికను మానభంగం చేస్తున్న నిందితుడు పారిపోయినట్లు చెప్పబడుతోంది.

అనంతరం పోలీసులు నిందితుని అరెస్టు చేశారు. ఆ నిందితుని, బాలికను వైద్య పరీక్షకు పంపారు. నిందితున్ని జుడిషియల్ కస్టడీలో ఉంచారు.

## సత్యసాయిబాబాపై రిట్ కొట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9:

పుట్టపర్తి సత్యసాయిబాబాస్వర్ణనియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని, ఆయనపై చర్య తీసుకోవాలని కోరుతూ తాను హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను తిరస్కరించిన దృష్ట్యా, ఈ విషయంలో జస్టిస్ వై. వి. అంజనేయులు ఇచ్చిన తీర్పుపై తాను పుల్ బెంచికి తిరిగి అప్పీలు చేస్తున్నానని భారతహేతువాద ఉద్యమ ప్రముఖుడు డాక్టర్ ప్రేమానంద్ తెలిపాడు.

సత్యసాయిబాబా గాలినుండి బంగారు వస్తువులు సృష్టించడం, వాటిని ప్రముఖ వ్యక్తులు ప్రత్యక్షంగాచూసి ఆమోదించడం జరిగిందని, అయితే శూన్యం నుండివస్తువులను సృష్టించడం చట్టం పరిధిలోకిరాదని న్యాయమూర్తి భావించారని అయన అన్నాడు.

భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ బాలకృష్ణ ఎరాడీ కుమార్తె వివాహ సందర్భంగా సత్యసాయిబాబా బంగారు గొలుసును శూన్యంలో సృష్టించి బహూకరించారని, ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలని ఆయన అన్నాడు.

క్షణంలో శూన్యం నుండి బంగారు వస్తువులను సృష్టించడం 'బంగారు యోరీ' క్రిందికి రాదా? అని డాక్టర్ ప్రేమానంద్ ప్రశ్నించాడు.

ఇటీవల బొంబాయిలో ఒక అడ స్మగ్లర్‌ను సోదా చేయగా కడుపులో బంగారం తేలితే శేము పెట్టారని. మరి బంగారం కడుపులోనే తయారయిందని భావించి ఆమెను వదిలేసి ఉండొచ్చు కదా? అని డాక్టర్ ప్రేమానంద్ ప్రశ్నించాడు.

## ఉద్యమ కారులతో చర్చించాలి: భవనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
గుంటూరు, ఆగస్టు 9:

రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా, అనుకూలంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న వారి ప్రతినిధులను ముఖ్యమంత్రి ఆహ్వానించి చర్చలు జరపాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం నొచించారు. ఈ చర్చలలో ప్రతిపక్షాలను కూడా కలిపి రాష్ట్రంలో ఏర్పడిన ఉద్రిక్త వాతావరణం నివారణకు కృషిచేయాలని కోరారు.

ప్రస్తుత పరిస్థితిని రాష్ట్రంలో కుల వైషమ్యాలను రెచ్చగొట్టే విద్వేషాలను కలిగిస్తున్నదని అందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వివిధ వర్గాల వారిని వారి అభిప్రాయాలను నివృత్తి చేయడానికి ప్రయత్నించాలని కోరారు.

రిజర్వేషన్‌ల పెంపుదలకు ఆయన సమర్థించారు. అయితే ముఖ్యమంత్రి పరిణామాలను పూహించకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని తొందర పాటుతో వ్యవహరించడంతో రాష్ట్రంలో అరాచక పరిస్థితులకు తావు ఏర్పడుతున్నదని అన్నారు.

రిజర్వేషన్‌లకు ఆదాయపరిమితి విధించడాన్ని సమర్థిస్తూ, పరిమితి మొత్తాన్ని వాస్తవ దృక్పథంతో మరికొంత పెంచాలని కోరారు.

## ఇంజనీరింగ్ సీట్లు 925, డిప్లొమా హోల్డర్ కోర్సు సీట్లు 258, పాలిటెక్నిక్ సీట్లు 190 పెంపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9:

కులంతో నిమిత్తం లేకుండా, మెరిట్ విద్యార్థుల కోసం 20 శాతం సీట్లు పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న పరిణామంగా ఇంజనీరింగు కళాశాలల్లో 925 సీట్లు, డిప్లోమా హోల్డర్ కోర్సులో 258 సీట్లు, పాలిటెక్నిక్ లలో 190 పెరిగాయి. సాంకేతిక యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీ చింతా కాయల అయ్యన్న పాత్రుడు విలేకరులకు నేడు ఈ విషయం తెలిపారు, కేవలం మెరిట్ ప్రాతిపదికపైనే ఇచ్చేందుకు 20 శాతం సీట్లను పెంచాలని నిర్ణయించినందువల్ల సీట్ల సంఖ్య 28 ఇంజనీరింగ్ కళాశాలల్లో 4610 నుంచి 5535కు డిప్లొమా హోల్డర్ కోర్సులో 1290 నుంచి 1543కు 66, పాలిటెక్నిక్‌లలో 9451 నుంచి 11, 359కు పెరిగిందని ఆయన వివరించారు.

66 ప్రభుత్వ ఐ.టి.ఐ. లలో సీట్ల సంఖ్య 14948 ఉండగా కొత్తగా 8 వేల సీట్లు పెంచారని, అదేవిధంగా 214 ప్రయివేటు ఐ.టి.ఐ.లలో 32, 760 సీట్లు ఉండగా కొత్తగా రెండు వేలు పెంచుతున్నారని తెలిపాడు.

ఇంజనీరింగ్ కళాశాలల్లో పాలిటెక్నిక్ లలో సీట్లను పెంచినందుకు అదనంగా కోటి రూపాయలు, ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో పెంచినందుకు మరో కోటి రూపాయలు భర్తీచేయడుతుందని చెప్పాడు. ప్రయివేటు ఐ.టి.ఐ. లలో పెంచినందువల్ల ప్రభుత్వానికి భర్చేమీ ఉండదని ఈ ఐ.టి.ఐ.లలో కేవలం డిమాండ్ ఉన్న కోర్సులలోనే సీట్లు పెంచారని తెలిపాడు. పెంచిన సీట్లు ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి అమలులోకి వస్తాయని అయన వివరించాడు.

పహకరించి అందోళన విరమించాల్సి అయన విజ్ఞప్తి చేశారు.

ఎన్. టి. రామారావుకోసం పాదేడు. భద్రాచలంలో రెండు రెసిడెన్షియల్ పాలిటెక్నిక్‌లను స్థాపించామని తన సంవత్సరం శ్రీశైలంలో మరొకటి ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పాడు.

ఎన్. సి. రామారావు కోసం కూడా ఈ సంవత్సరం రాజమండ్రిలో ఒక రెసిడెన్షియల్ పాలిటెక్నిక్‌ను ఏర్పాటు చేస్తామని మరొకటి ఎక్కడ పెట్టాలనేది నిర్ణయంకాలేదని చెప్పాడు. ఒక్కొక్క పాలిటెక్నిక్‌కు రెండు కోట్ల రూపాయల వ్యయమవుతుందని ఇటువంటి పాలిటెక్నిక్‌ల ఏర్పాటు దేశంలో మొదటి సారి అని అన్నాడు.

మెదక్‌లో ఈ సంవత్సరం ఒక మహిళా పాలిటెక్నిక్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పాడు.

## రవుండ్‌టేబుల్ సమావేశం: నాయుడు

ఏలూరుపట్టణం, ఆగస్టు 9:

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు నిర్వహిస్తున్న అందోళన సమస్యను పరిష్కరించటానికి ప్రతిపక్షాలు, విద్యార్థి నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర టి. డి. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకయ్యనాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాడు.

రిజర్వేషన్ల సమస్యను వివరంగా చర్చించాలని అయన కోరాడు. "ఇప్పటికి మించిపోయినది లేదు. ప్రస్తుత అందోళనకు శాంతియుత పరిష్కారం కనుగొనాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు కోరుతున్నట్లయితే వెంటనే రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలి" అని అయన విలేకరులతో అన్నాడు.

రానున్న మండల ఎన్నికలను దృష్టిలో వుంచుకొని రాజకీయ దురుద్దేశంతో రిజర్వేషన్ల కాలాన్ని హెచ్చించాలని అయన విమర్శించాడు. టి. డి. పి. నాయకులు విమర్శిస్తూ టి. డి. ప్రభుత్వం ఒక పథకం ప్రకారం రాష్ట్రంలోని ప్రజా స్వామ్య సంస్థలను బలహీన పరుస్తోంది" అని శ్రీ నాయుడు అరోపించాడు. ప్రజాస్వామిక సంస్థలను తన జేబు సంస్థలుగా మార్చటానికి టి. డి. పార్టీ ప్రయత్నిస్తోందని అయన విమర్శించాడు.

టి. డి. ప్రభుత్వం ప్రజాస్వామిక సంస్థలను నాశనం చేస్తోందనటానికి నిదర్శనం తీ. సహకార ఎన్నికలు నిర్వహించటానికి తిరస్కరించటం. హడావుడిగా మండల జిల్లా పరిషత్తు బిల్లు ఆమోదింపచేయటం ఉదాహరణలని అయన అన్నాడు.

ఈ విషయాలపై బహిరంగ సభల ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించటానికి టి.టిపి. ఉద్యమాన్ని ప్రారంభించిందని శ్రీ నాయుడు తెలిపాడు. ఈ ఉద్యమం 1987 జనవరి 2వ తేదీ వరకు సాగుతుందని, జనవరి 2వ తేదీన విజయవాడలో లక్షకు పైగా ప్రజలతో ర్యాలీని నిర్వహిస్తామని అయన తెలిపాడు.

### కొత్త తరహా నిరసన

వంగల్లు, ఆగస్టు 9:

రిజర్వేషన్ల వ్యతిరేక అందోళనలో భాగంగా వరంగల్లు వైద్య విద్యార్థులు కొత్త తరహా నిరసన ప్రదర్శన చేపట్టారు. సుమారు 200 మంది వైద్య విద్యార్థులు, స్థానిక ఎం.జి.ఎం. అస్పత్రి జూనియర్ డాక్టర్లతో కలిసి ఆ అస్పత్రి నుండి జె.పి.యస్. రోడ్డు వరకు, చీపుర్లు శేతబట్టి వీధులు శుభ్రం చేశారు. విద్యార్థినులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. దారిలో మరికొందరు ఇతర కళాశాలల విద్యార్థులు వీరితో కలిశారు.

నవ సంఘర్షణ సమితి కార్యకర్తలపై పోలీసుల జులుం మితిమీరి పోతోందని వరంగల్ యూనిట్ కన్వీనరు శ్రీ త్రిలోక్ బాసరెడ్డి అరోపించాడు. గురువారం నాడు రోడ్డుపై జరుగుతున్న 15 మంది విద్యార్థులను అకారణంగా నిర్బంధించారని అన్నాడు. హైదరాబాద్ మల్కాజ్‌గిరిలో సంపూర్ణ సమితి కార్యకర్తలపై జరిగిన దాడిలో టి.డి.పార్టీ కార్యకర్తల హస్తం వుందని అరోపిస్తూ, ఈ సంఘటనకు నిరసన తెలిపాడు. (కం)

### హుండీ నుండి రు. 20 వేలు చోరీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 9:

నికిందరాబాదు జె.ఎం.సి.ఎ. సమీపంలోని శ్రీ సిద్ధి వినాయక దేవాలయంలోకి ఒక దొంగ ప్రవేశించి, హుండీనుండి దాదాపు రు. 20 వేలు నగదు ఎత్తుకు పోయాడు.

మారేడుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఇదిలా ఉండగా, రాంనగర్ నుండి న్యూనల్లకుంటలో గురువారం సాయంత్రం రిజర్లో వెడుతున్న ఒక శ్రీ వెడనుండి రు. 12 వేలు విలువచేసే 6 గ్రాముల బంగారు గొలుసును సైకిల్‌పై వచ్చి ఒక వ్యక్తి గుంజుకొని పారిపోయాడు.

నల్లకుంట పోలీసులు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### ఆయుధాలతో దాడి: ఇద్దరి మృతి

మదిలీపట్నం, ఆగస్టు 9:

ఇబ్బటికి 45 కిలోమీటర్ల దూరంలోని అవనిగడ్డ సమీప గ్రామం ఇమ్మడుమూడిలో కొందరు వ్యక్తులు ఆయుధాలతో దాడి చేయగా ఇద్దరు మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారు. వారిలో ఒకని పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ బదుగురు ఒక కేసులో నిందితులు వీరిని ఇద్దరు కానిస్టేబుల్స్ అవనిగడ్డకు తీసుకుని వస్తుండగా ఈ దాడి జరిగిం ఒక కానిస్టేబుల్ కూడా ఈ గొలో గాయపడ్డాడు.

వ్యక్తం

రాజీకీయ కక్షలు ఈదాడికి కారణం అని చెప్పబడుతున్నది.

జనం కోసం

నాడుడు

## సాలీళ్ళ గొప్పతనం

న్యూఢిల్లీ, ఆగస్టు 9:

పొటానియం సైనేడ్ సహాయం కలిగినవిషం. దీనిని సేవించిన ఏజీవి అంతా ప్రాణానికి బయటపడడం కల్ల. అయితే ఇంత ప్రమాదకరమైనవిషమూ సాలీడును ఏమీచేయజాలదని పరిశోధనలలో తేలింది.

స్విట్సర్లాండ్‌లోని లెగన్స్‌బర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక శాస్త్రవేత్త పొటానియం సైనేడ్‌ను ఇంజెక్షన్ ద్వారా ఎక్కించి తంపన క్రిమికీటకాలను సాలీడులకుఆహారంగా యిచ్చినప్పుడు ఈ విషయం విదితమైంది. ఆ సాలీళ్ళు పొటానియం సైనేడ్‌తో తంపకలిన ఆ క్రిమికీటకాలను హాయిగా భక్షించి క్షేమంగా బతికున్నాయి.

ఈ శాస్త్రవేత్త పరిశోధనలో మరో విషయం కూడా వెల్లడైంది. సాలీళ్ళు తచ్చిపోయిన జీవాలను భక్షిస్తాయని శాస్త్రవేత్తలు యింతవరకూ భావిస్తూ వచ్చారు. ఆ భావన తప్పని ఈ ప్రయోగంద్వారా రుజువైందనిజర్మన్ రిసర్చ్ సర్వీస్ వెల్లడించింది.

అంతేకాదు పొటానియం సైనేడ్‌తో ప్రాణాలు పోగొట్టుకున్న క్రిమికీటకాలను ఆధికంగా భక్షించిన సాలీళ్లు తమ ఆహారపు అలవాట్లను కూడా మార్చుకుంటున్నాయి.

పొటానియం సైనేడ్‌ను హాయిగా సేవించి వర్ధిల్లుతున్న సాలీళ్ళ ద్వారా ఈ భయంకర విషానికి విరుగుడు కనుగొన వచ్చేమో.

## అణుపరీక్షలని పేదానికిఅమెరికా తిరస్కృతి

వాషింగ్టన్, ఆగస్టు 9:

అణ్వాయుధ పరీక్షలను పూర్తిగా నిలిపివేయాలని భారత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీతో సహా అడుదేశాల అధినేతలు చేసిన విజ్ఞప్తిని అమెరికా తిరస్కరించింది.

అమెరికా ప్రభుత్వ అధికారులు విడుదల చేసిన ఒక ప్రకటనలో అడుదేశాల అధినేతల విజ్ఞప్తిలో చిత్తశుద్ధిలేదని అభిప్రాయపడ్డారు.

అణుపరీక్షల నిషేధంవల్ల యుద్ధప్రమాదం పూర్తిగా నివారణకాదని అన్నారు. అణుయుద్ధాన్ని నివారించాలనే వీరి విజ్ఞప్తిలో తమకు పూర్తిగా ఓట్వాపమున్నా అణుపరీక్షల నిషేధంవల్ల మేలుకలుగుతుందని తమకు నమ్మకంలేదని తెలిపారు.

అణుయుద్ధంలో పూర్తి విజయం సాధించలేమని అమెరికా అర్థంతుడు గరంలోనే ప్రకటించారని. దానికి అనుగుణంగానే తమ విదేశీవిధానంలో అణ్వాయుధ నిరాయుధీకరణకు అత్యంత ప్రాధాన్యత యిస్తున్నామని అన్నారు.

అణ్వాయుధాల అదుపు ప్రపంచ శాంతికి దోహదం చేయగలదని, యీ విషయం దృష్టిలో వుంచుకొని రష్యాతో విస్తృత పరిధిలో చర్చలు జరుపుతున్నామని వారు పృష్టం చేశారు. అడుదేశాల అధినేతల విజ్ఞప్తిని అమలు చేస్తే ఇప్పటికే పెరిగిపోయిన రష్యా అణుపాటవ శక్తికి ప్రమాదంలో ఎడుదు వుండదని వారు అభిప్రాయపడ్డారు.

అణ్వాయుధ పరీక్షలను నిషేధించడానికి అమెరికా అధ్యక్షుడు రష్యాలో చర్చలు జరపాలనే శ్రీమాన్ని అమెరికా సెనేటు, ప్రతినిధుల సభ ఆమోదించాయి. కాని ఉన్నత అధికారులు యీ ప్రతిపాదనను తిరస్కరించే సూచనలున్నాయి. నిషేధ ఒప్పందం జరిగినా, యీ నిషేధం అమలు జరుగుతుందా లేదా అనే విషయం కనిపెట్టడం కష్టసాధ్యమని. రష్యా గతంలో ఇటువంటి ఒప్పందాలు భాతడు జేయలేదని వారు అంటున్నారు.

అమెరికా ప్రతినిధులు పభలో మెజారిటీ డెమొక్రటిక్ పార్టీ నాయకుడు జిమ్ రైట్, మాస్కోనుండి అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం కుదుర్చుకొనే ప్రతిపాదన వచ్చిందని, అమెరికా ప్రభుత్వం దీని విషయంలో జాగరూకతవహించాలని కోరారు.

## మత తత్వంపై పోరాటానికి యువజన కాంగ్రెస్ ప్రతిన

న్యూఢిల్లీ, ఆగస్టు 9:

'క్విట్ ఇండియా దినోత్సవం' సందర్భంగా యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు మత తత్వాన్ని చీల్చి చెండాడడానికి, శాంతి, మత సామరస్యాలను పెంపొందించేందుకు కృషి చేయడానికి శ్రీమతి గాంధి సమాధి వద్ద ప్రతిజ్ఞ కొన్నారు.

యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ అనంద్‌శర్మ కార్యకర్తలచేత ప్రతిన చేయించారు. తర్వాత కార్యకర్తలు నగరంలోని వివిధ ప్రాంతాలగుండా మౌన ఊరేగింపు జరిపారు. బహదూర్ జంగ్ రోడ్డులో ఇందిరా గాంధీ మెమోరియల్ వద్ద ర్యాలీ నిర్వహించబడింది. ప్రార్థనా సమావేశం కూడా జరిగింది.

వివిధ రాష్ట్రాల రాజధానులలో, జిల్లా కేంద్రాలలో మౌన ఊరేగింపులు జరిగాయి జనతా పార్టీ ఢిల్లీ విభాగం ఈ రోజును సమైక్యతాదినంగా పాటించింది.

## ప్రతిభకు అన్యాయం జరుగదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
గుంటూరు, ఆగస్టు 9:

రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహిస్తున్న నవ సంఘర్షణ సమితి నాయకులతో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డా॥ ఎం.వి.ఎస్. కోటేశ్వరరావు శుక్రవారం రాత్రి చర్చలు జరిపినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు ఉద్యమ నాయకులను పిలిపించి ప్రభుత్వ విధానాలను వివరించి. వారి అనుమానాలను నివృత్తి చేయడానికి ప్రయత్నించినట్లు తెలిసింది.

రాత్రి 1 గంట వరకు జరిగిన చర్చలలో ఉద్యమం విరమించవలసిందిగా పత్రచెప్పటానికి ప్రయత్నించారని, ప్రతిభగలవారికి అన్యాయం జరగదని మంత్రి హామీ ఇచ్చారని తెలుస్తున్నది.

మంత్రులందరినీ తమ తమ జిల్లాలకు వెళ్ళి ఉద్యమకారులతో చర్చలు జరుపవలసిందిగా ముఖ్యమంత్రి ఆదేశించడంతో గత రెండు రోజులుగా వివిధ జిల్లాలలోని ఉద్యమకారులతో మంత్రులు చర్చలు జరుపుతున్నట్లు శె. డే. పార్టీ ప్రతినిధి ఒకడు చెప్పాడు.

రిజర్వేషన్‌లను సమర్థిస్తున్న సమతగ్రామ పరిషత్ నాయకులతో కూడా గుంటూరులో ఆరోగ్యశాఖ మంత్రి చర్చలు జరిపారు. కళాశాలలు పని చేసే విధంగా కృషి చేయాలని అయన వారిని కోరినట్లు తెలిసింది. రిజర్వేషన్‌ల వ్యతిరేక ఉద్యమానికి అనుకూలమైన గుంటూరు ప్రభుత్వ అసుపత్రి సూపరింటెండెంట్ అవసరం లేకపోయినా బెడ్ సేవంట్ వాడ్డంను మూసివేస్తున్నట్లు నవ సమ సంగ్రామ పరిషత్ నాయకుడు ఆరోగ్య శాఖ మంత్రికి ఫిర్య

# చర్చలద్వారా పరిష్కారం : ఆరేటి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9 :

హింసాకాండవల్ల సమస్యలు పరిష్కారం కావని, శాంతియుత వాతావరణంలో చర్చలవల్లనే సమస్యలు పరిష్కారం సాధ్యమని, ఆర్. టి. సి. చైర్మన్ ఆరేటి కొటయ్య నేడిక్కడ చెప్పారు

గత వారంలో జరిగిన రెండు బంద్‌ల వల్ల ఆర్ టి. సి.కి ఎంత నష్టం వాటిల్లిందని ఆంధ్రపత్రిక ప్రతినిధి యివాళ ఉదయం శ్రీ కోటయ్యను ప్రశ్నించగా ఆర్. టి. సి.కి ఎంత నష్టం వచ్చిందనే సమస్య కాదని, సగటు ప్రధాన సమస్య అని శ్రీ కోటయ్య ప్రయాణీకుడు అత్యవసర సర్వీసుగా అన్నారు. ప్రతిరోజు ఏ ఒక్కరిసొత్తుకాదని అయన అన్నారు.

అర్. టి. సి.ని పరిరక్షిస్తాడనీ అటువంటి వారికి ఎంత నష్టం వాటిల్లిందనేది మదింపు చేయదామని ఆయన ఇందులో చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం పేద వారికి చేయూత నివ్వాలని, మానవ దృక్పథంతో రిజర్వేషన్లను పెంచిందని, ఇది అతి సున్నితమైన సమస్య అని, చర్చల ద్వారానే అది పరిష్కారం కాగలదని, ఈసందర్భంగా విద్యా మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సూచనలను అందోళన కారులు సద్భావంతో అవగాహన చేసుకోవాలని శ్రీ కోటయ్య కోరాడు.

రాష్ట్ర ముఖ్య మంత్రి దారిద్ర్యనిర్మూలనకు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు విలవిపోకుండా, ఈ ఏడాది విద్యార్థుల చదువు పాడవకుండా వుండాలనేది

## రేసుల ఎంపికలు

హైదరాబాద్, ఆగస్టు 9;
ఆదివారం (10-8-86) రేసుల ఎంపికలు

1వ రేసు :
1 మెగాకార్ప్ 2 రెడ్‌రాంబో

2వ రేసు ;
1 కింగ్ ఆఫ్ ది హిల్స్ 2 షాన్-ఎ-దిల్

3వ రేసు :
1 ది బెస్ట్ మాన్ 2 విజయధనుష్
3 గిల్మీ గోల్డ్

4వ రేసు :
1 లిప్‌లీ లతీఫా 2 వన్ టూత్రీ

5వ రేసు :
1 మాకోమిడోర్ 2 బాగ్ ఆఫ్ గోల్డ్
3 గోల్కొండ క్వీన్

6వ రేసు ,
1 గోల్కొండస్టార్ 2 డార్క్‌డయానా
3 హేపీ వెంచర్.

డేస్ బెస్ట్ :
కింగ్ ఆఫ్ ది హిల్స్

డాక్‌పాట్ 2 3,4,5,6
ట్రయిల్ 4 5 6,
తనాలా 3 5 6.

## కారు ప్రమాదంలో మంత్రికి గాయాలు

నిర్మల్, ఆగస్టు 9 :
నిర్మల్ సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ జి. రామారావు ఆయన సిబ్బంది స్వల్పంగా గాయపడ్డారు. అది లాబాద్ జిల్లా వర్యటన ముగించుకొని వస్తుండగా యీ ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న లారీని చూసి మంత్రి ప్రయాణిస్తున్న కారు ద్రయివరు బ్రేకు వేయగా వెనుక నేవస్తూన్న పోలీసు ఎస్కార్టు జీపు మంత్రికారును గుద్దికొన్నది. (కం)

న్యూఢిల్లీ, ఆగస్టు 9 :
నూతన జాతీయ విద్యావిధానం • అమలుకు సంబంధించిన 'కార్యక్రమపథకం' శుక్రవారంనాడు ప్రభుత్వం రాజ్యసభకు సమర్పించింది. 204 పేజీల పత్రమిది.

## కన్నడ కవికి జాతీయ అవార్డు

భోపాల్, ఆగస్టు 9 :
1986-87 సంవత్సరానికి "కబీర్ సమ్మాన్" అవార్డు కన్నడ కవి శ్రీ గోపాలకృష్ణ అడిగకు లభించింది.

## 14వ తేదీ గురువారంబ్రహ్మాండమైన విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

గమనిక :- సుదర్శన్ 35 ఎంఎం, గీత ఎ/సిలలో 14 మరియు 15తేదీలలో రిజర్వేషన్ అటలు. సత్యం 70 ఎంఎం లో 14వ తేదీన 5 ఆటలు. సుదర్శన్ 35 ఎంఎం, నవరంగ్, గీత, మేనక థియేటర్లలో మొదటివారమంతా రోజు 4 ఆటలు.




సుదర్శన్ 35mm ఎ/సి హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్
9_15 12_15 3_15 6_15 9_15 — రోజూ ఉదయం ఆటలు ఉ. 10_30 గం.లకు

శాలిమార్ (కింగ్‌కోఠి) ఉ. 11_15 గం.లకు

కుమార్ 70mm ఎ/సి (కాచిగూడా) రోజు 2 ఆటలు ఉ. 10_30 గం. & 1_30 గం. — నవరంగ్ ఎ/సి (జాంబాగ్) 12_00 3_00 7.00 10_00

మీరా డీలక్స్ ఎ/సి (మైరతాబాద్) 11_00 2_00 6_00 9_00 — సత్యం 70mm (అమీర్‌పేట) 9_15 11_45 2_45 6_45 9_45

శోభన (బాలానగర్) 11_00 2_15 6_00 9_00 — మేనక (లాల్‌దర్వాజ) 11_00 2_00 6_00 9_00 — రాధిక (కాప్రా)

సురేష్ 70mm ఎ/సి (సీతాఫల్‌మండి) 12_00 3_00 6_45 9_45 — వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11_45 2_45 6_45 9_45

గీత ఎ/సి (రామచంద్రాపురం) 9_30 12_30 3_30 7_15 10_15

కాకతీయ 70mm (వరంగల్) — శ్రీదేవి (హనుమకొండ) — సుందర్ (ఖమ్మం)

నటరాజ్ (మిర్యాలగూడ) — రామా (మిర్యాలగూడ)

అడ్వాన్సు బుకింగ్ :- సుదర్శన్ 35 ఎంఎం లో రేపటి నుండి ఉ. 11 గం.ల నుండి మ. 12 గం.ల వరకు & సా. 4 నుండి 5 గం.ల వరకు గలదు.

వైజాం : సురేష్ ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్

నేడేచూడండి — నేడేచూడండి

గమనిక :- సంధ్య 35 ఎంఎం లో 17వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు. మిగతా థియేటర్లలో నేడు 4 ఆటలు




సంధ్య 35mm ఎ/సి-హైదరాబాద్ 11.00 2.00 6.00 9.00 — ప్రశాంత్ ఎ/సి సికింద్రాబాద్ 11.00 2.00 6.00 9.00

వెంకటరమణ 70mm కాచిగూడా రోజూ ఉ. 10_45 గం.కు — మీరాడీలక్స్ ఎ/సి-మైరతాబాద్ 11_00 2_00 6_00 9_00 — శోభన బాలానగర్

శీష్‌మహల్ అమీర్‌పేట 11_45 — సురేష్ 70mm ఎ/సి-సీతాఫల్‌మండి 2_45 6_45 — తిరుమల70mm ఎ/సి బాదర్‌ఘాట్ 9_45

శ్రీరమణ ఎ/సి-అంబర్‌పేట 11.30 2_00 6_00 9_00 — కృష్ణ చిత్రమందిర్ ఉప్పల్ 12_15 3_00 6.45 9.45

శ్రీనివాస రామచంద్రాపురం 12_15 3.30 7.15 10.15 — సీతారామ వరంగల్ — వెంకట్రామ వరంగల్

అశోక్ హనుమకొండ — రాజరాజేంద్ర విజాహాబాదు — వెంకటేశ్వర మిర్యాలగూడా

అన్నపూర్ణ ఖమ్మం — నర్తకి ఖమ్మం (ఉదయంఆటలు) — రాఘవమహల్ ఖమ్మం

అడ్వాన్సు బుకింగ్ : రోజు ఉ॥ 11 గం॥ నుండి మ॥ 1 గం॥ వరకు & సా॥ 4 గ॥ నుండి 5 గం॥ వరకు కలదు. — శ్రీ సాయికృష్ణ ఫిలింస్


క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది.
ప్రేమ, చట్టానికి మధ్య జరిగే సంఘర్షణ. పళ్ళు గగుర్పొడిచే యాక్షన్ సన్నివేశాలతో కూడిన చిత్రం.




"కర్మ"
తా॥ దిలీప్‌కుమార్, నూతన్, శ్రీదేవి, పూనం ధిల్లాన్, అనిల్‌కపూర్, జాకీ షరాఫ్, అనుపమ్ ఖేర్, శక్తికపూర్, థారాసింగ్ మరియు సనీరుద్దీన్‌షా
సత్యనారాయణ (దక్షిణ ప్రాంతం)

రామకృష్ణ 70 ఎంఎం
(70mm ప్రింట్ స్టీరియో ఫోనిక్ సౌండ్‌తో)
రోజు 4 ఆటలు ; 10_30 2_00 5_45 & 9_30

నేడు 4 ఆటలు
రాయల్ అజంతా సూరజ్ మిలన్ 70mm రాజాడీలక్స్
10_30 2_00 5_30 9_00
అమరావతి షమా కోణార్క్ ఆరాధన గోకుల్
11_30 3_00 6_30 9_45

అడ్వాన్స్ బుకింగ్ : రు. 7/- మరియు రు. 5/- తరగతులకు మాత్రమే రామకృష్ణ 70 ఎంఎంలో ఉ. 11 గం॥ నుండి మ॥ 1 వరకు & సా॥ 4 గం॥ నుండి 6 గం॥ వరకు గల్గదు. ఇతర థియేటర్లలో ఉ. 11 గం.నుండి 1 గం. వరకు & సా॥ 4 నుండి 6 గం॥ వరకు గలదు.
— శివశక్తి ఎంటర్ ప్రైజెస్ రిలీజ్

నేడే చూడండి ! — నేడే చూడండి !
నేడు 4 ఆటలు




పి.బి.ప్రసాద్ ఎన్.బంగార్రాజు,దాసంరాజశేఖర్‌రెడ్డి

లాంబా70ఎంఎం ఎ/సి సికింద్రాబాద్ 11.15 2.15 6.00 9.00 — సుదర్శన్ 70ఎంఎం ఎ/సి హైదరాబాద్ (రోజు ఉ. 10.45 గం॥లకు)

శ్రీదేవి ఎ/సి చిలకలగూడ (రోజు ఉ. 10గం॥లకు) — రామచంద్ర ఎ/సి మల్కాజ్‌గిరి 11.00 2.00 6.00 9.00

నవరంగ్ ఎ/సి జాంబాగ్ 12_00 3_00 7_00 10_00 — షా థియేటర్ ఎ/సి హెచ్.ఎమ్.టి. రోడ్ 12_00 3_00 6_45 9_45

రాధిక (వరంగల్) — విజయ ఎ/సి (హనుమకొండ)
—శ్రీ దుర్గా ఫిలింస్

నేడే చూడండి ! — నేడే చూడండి !
విజయవంతమైన 6 వ వారం
సందమూరి జయకృష్ణ సమర్పణ — రామకృష్ణ సినీ స్టూడియోస్




రామకృష్ణ రిలీజ్
కథ-మాటలు ఎ.కోదండరామిరెడ్డి — పాటలు సందమూరి హరికృష్ణ

తారకరామ హైదరాబాద్ 2_30 6_15 9_30 — మనోహర్ సికింద్రాబాద్ 2.15 6.30 9.30

రామయ్య చిత్రమందిర్ వరంగల్ — కిన్నెరసాని ఖమ్మం

శ్రీనివాస జగిత్యాల — సటరాజ్ విజాహాబాద్

పూర్ణపిక్చర్ పాలెస్ కొత్తగూడెం — శ్రీవెంకటేశ్వరడీలక్స్ కరీంనగర్

అడ్వాన్స్ బుకింగ్ : తారకరామ థియేటర్లలో ప్రతిరోజు ఉదయం ఉ. 11 గం. నుండి మ. 12 గం. వరకు & సా. 4 గం. నుండి 5 గం. వరకు. ఇవ్వబడును. — రామకృష్ణ రిలీజ్

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది
ప్రేమ, జీవితం మధ్య నలిగే మూడు సున్నిత హృదయాలు, త్రికోణం... మగాడికి విజయం...అపైన జరిగే రసవత్తరమైన కథనం చిత్రం.

"తీస్రా కినారా"
తా॥ రాజ్‌బబ్బర్, స్మితా పాటిల్, అనిల్‌రాజ్, పెయింటల్, జావేద్‌ఖాన్, కల్పనా అయ్యర్

నేడు 4 ఆటలు
దిల్షాద్ ఎ/సి
12_00 3_30 6_30 9_30
మంజూ ఎ/సి
11_30 3_00 6_15 9_15
రేపటి నుండి
షామ్ ఆషా ఎ/సి
రోజు ఉ॥ 11_30 గంటలకు ఒక ఆట

అడ్వాన్సు బుకింగ్ :- ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు & సా॥ 4 నుండి 6 గంటల వరకు ఇవ్వబడును. విరాళచెందకుండుటకై ముందుగా బుక్ చేసుకోండి.
—సునీల్ ఎంటర్‌ప్రైజెస్ రిలీజ్

విజయవంతమైన 13 వ సంయుక్తవారం !
రోజూ 3 ఆటలు 2_30 6_15 9_15

హెచ్చరిక: ఈ చిత్రమునకు సంబంధించిన పూర్తి వీడియో హక్కులన్నియు నిర్మాతవే. ఈ చిత్రమును ఎవరైనా ఎక్కడైన వీడియోలలో ప్రదర్శించిన ఎడల వారు సెక్షన్ 52 A 64 ప్రకారం క్రిమినల్‌గా శిక్షార్హులు.




వెంకటేశ 70 ఎంఎం ఎ/సి (హైదరాబాద్) — అంజలి సికింద్రాబాద్
కాకతీయ 35mm వరంగల్ — అశోక్ విజాహాబాద్ — సర్తకి ఖమ్మం
నటరాజ్ కరీంనగర్ — శకుంతల మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్; వెంకటేశ 70ఎంఎం థియేటర్‌లో రోజు ఉ॥ 11గం. నుండి మ॥ 1 గం. వరకు & 4 గం. నుండి 5 గం. వరకు కలదు. —శ్రీ లక్ష్మీచిత్ర

నేడే చూడండి — నేడే చూడండి
గమనిక :- దేవి 70 ఎంఎం ఎ/సిలో ప్రతిరోజు 4 ఆటలు




దేవి 70 ఎంఎం ఎ/సి హైదరాబాదు
11_00 2_15 6_00 9_00

మీరా ఎ/సి మైరతాబాదు 11_00 — పార్వతీ టాకీస్ సికింద్రాబాదు 2_15 6_00 9_00

వెంకటాద్రి70mm ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11_45 — శ్రీదేవి ఎ/సి చిలకలగూడా 3_00 6_45 — సత్యం70mm ఎ/సి అమీర్‌పేట 9_45

కుమార్ 70mm ఎ/సి కాచిగూడా — జెమిని ఎ/సి వరంగల్
రోజు 2 ఆటలు ఉ. 10_30 & మ. 1_30 గం.

శ్రీదేవి ఎ/సి హనుమకొండ — వినోద డీలక్స్ ఎ/సి ఖమ్మం — లలితమహల్ విజాహాదు
—శ్రీ వెంకటకృష్ణ


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

## నేడు టీవీలో

ఉ॥ 8_00 హైదరాబాదు లాల్‌బహదూర్ స్టేడియంలో జరుగుతున్న అంతర్జాతీయ బాలీబాల్ పోటీల రికార్డింగ్.
9_30 శరత్ సంజీ గుర్బాని
9 45 మోగ అవుర్ స్వాతంత్ర్య
10_00 ఫామస్ ఫైవ్
10_30 ఆరోహి
11 00 అప్పు అప్
11_25 సీక్రెట్స్ ఆఫ్ దిసీ
12_05 కచ్చీదూప్
12_35 లేనాదేనా
1_00 ఖజానా
1_30 ప్రాంతీయ భాషా చలన చిత్రం
3_45 క్రీడా ప్రపంచం
4_45 టువర్డ్స్ ఎబెట్టర్ టు ఫ్యూచర్
సా॥ 5_15 హిందీ చలన చిత్రం
"అప్నే పరాయే"
తా॥ అమోల్ పాలేకర్, శబనాఅజ్మీ.
7_30 వార్తలు
7_45 చలనచిత్రం తరువాయి భాగం
జాతీయ కార్యక్రమాలు
8 40 సమాచార్
9_00 ఎయిర్ హోస్టెస్
9_30 ఆంగ్లంలో వార్తలు
10_00 హాకన్-కరెంట్ ఎఫైర్స్
10_30 హూస్కో గుడ్ విల్ గేమ్స్
11_05 భారత ఆచారాలు-రక్షణ బంధన్
11 25 ముఖ్యవార్తలు
8) ఎత్తు
9) డ్రైవింగ్


విజయవంతమైన 4 వవారం




సంగం ఎ/సి హైదరాబాద్
2_15 6_00 9_00

రేపటి నుండి
అజంతా ఎ/సి సికింద్రాబాద్ — విక్రాంతి ఎ/సి జాంబాగ్
ఉ. 11_30 గంటలకు
శీష్‌మహల్ అమీర్‌పేట మ. 12 గంటలకు

నవీన్ వరంగల్ — నటరాజ్ మిర్యాలగూడా (ఉదయం ఆటలు)
నటరాజ్ కరీంనగర్ (ఉదయంఆటలు)
రామాటాకీస్ జగిత్యాల — కవిత గోదావరిఖని
ఆనంద్ థియేటర్ బోధన్ —జగపతి పిక్చర్స్

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది
స్కైలైన్ 70mm (బషీర్‌బాగ్)
రోజూ 4 ఆటలు : 1_45 3_45 6_45 9_45
జంటనగరాల సినీ ప్రేక్షకులను "బాడెరెక్" అహ్వానిస్తున్నది.

సీజన్స్"
గం. 6 గం. వరకు నిర్విరామంగా కలదు